ప్రజాపక్షం
జిల్లా అనుబంధం
కరీంనగర్ సిరిసిల్ల పెద్దపల్లి జగిత్యాల నిర్మల్
ఆదిలాబాద్ మంచిర్యాల నిజామాబాద్ కామారెడ్డి
మంగళవారం | 11 ఫిబ్రవరి , 2025 | పేజీలు :08

## పట్ట పగలు వెలుగుతున్న వీధి దీపాలు




**ప్రజాపక్షం/ఎడపల్లి:** ప్రభుత్వాలు విద్యుత్ ఆదాకు ఎన్నో మార్గదర్శకాలు చేస్తున్న క్షేత్రస్థాయిలో అవి అమలుకు నోచుకోవడం లేదు. విద్యుత్ అధికారులు, గ్రామ పంచాయతీ సిబ్బంది నిర్లక్ష్యం వల్ల అవి నీరుగారిపోతున్నాయి. గ్రామాల్లో రాత్రిళ్ల మాత్రమే వెలగాల్సిన వీధి దీపాలు పట్ట పగలు కూడా వెలుగుతుండటంతో అధికారుల నిర్లక్ష్యం కొట్టొచ్చినట్లు కనబడుతోంది. దీనికి నిదర్శనం మండల కేంద్రంలోని ఎంపిడిఒ కార్యాలయం బయట పట్టపగలు వెలుగుతున్న ఎల్ఇడివీధిదీపాలే సాక్ష్యం. ప్రభుత్వాలు గ్రామస్థాయిలో విద్యుత్ ఆదా చేసేందుకు ఎల్ఇడివీధిదీపాలు అమర్చేందుకు మార్పులు తీసుకవచ్చింది. పెద్ద మొత్తం వ్యయంతో ఏర్పాట్లు చేస్తున్న విద్యుత్ ఆదా మాత్రం అధికారులు చేయలేకపోతున్నారు. ఇకనైనా గ్రామస్థాయిలో పంచాయతీ సిబ్బంది, విద్యుత్ అధికారులు పట్టపగలు వెలుగుతున్న వీధి దీపాలపై దృష్టి సారించి విద్యుత్‌ను ఆదా చేయాలని ప్రజలు కోరుతున్నారు.

# అక్రమంగా తరలిస్తున్న పి.డి.ఎస్ బియ్యం పట్టివేత

పిడిఎస్ బియ్యం వ్యాపారుల గుండెల్లో రైళ్లు.పిడిఎస్ బియ్యాన్ని పాలిష్ చేసే సన్నగా చేసి అమ్మే వ్యాపార రాకెట్ ని ఛేదించిన జిల్లా పోలీసులు..

800 బస్తాలు సుమారుగా 40,000 కిలోలు బియ్యం స్వాధీనం చేసుకున్నట్లు ఎస్పి జానకీ షర్మిల వెల్లడి..




**ప్రజాపక్షం/బైంసా :** బైంసా పట్టణంలో శుక్రవారం రాత్రి సుమారుగా 9 గంట ప్రాంతం లో బైంసా లోని నిర్మల్ ఎక్స్‌రోడ్ వద్ద కారు మలుపు తిరుగుతూ ఉండగా మహారాష్ట్ర వైపు నుంచి నిర్మల్ వైపుకు వస్తున్నటువంటి లారీ ఢీ కొట్టి ఆగిపోవడం జరిగింది.లారీ డ్రైవర్ అనుమానాస్పదంగా సమాధానాలు చెప్పటం వల్ల జిల్లా ఎస్పికి సమాచారం అందించిన బైంసా పోలీస్ సిబ్బంది.వెంటనే స్పందించిన జిల్లా ఎస్పి డా.జానకి షర్మిల కు తెలియజేయగానే జిల్లా ఎస్పి ఒక ప్రత్యేక టీం ఏర్పాటు చేయడం జరిగింది.ప్రత్యేక టీంఎస్పి సూచనల మేరకు దానిలో ఉన్న బియ్యాన్ని పరిశీలించి అది పిడిఎస్ గుర్తించారు.ఎస్పిసూచనలతో మొత్తం 800 సంచుల్లో ఉన్న 40 టన్నుల బియ్యాన్ని సీజ్ చేయటం జరిగింది.మహారాష్ట్ర తెలంగాణ లో పిడిఎస్ బియ్యం అక్రమంగా తరలించడం,రైస్ మిల్లుల యజమానులు బియ్యాన్ని అక్రమంగా తరలించడంపై ప్రాదమికంగా దర్యాప్తు చేయటం జరిగినది.రవుఫ్,హనుమంతు రెడ్డి,సంబంధిత వ్యక్తుల పై ప్రత్యేకంగా దృష్టి పెట్టగా,పిడిఎస్ బియ్యం అక్రమంగా తరలించడం,బియ్యం అక్రమంగా తరలించడం,బియ్యం మిల్లులలో వడ్లని అక్రమంగా తరలిస్తున్నారని తెలుసినది 36 టన్నుల పిడిఎస్ బియ్యాన్ని తీసుకెళ్తున్న లారీని స్వాధీనం చేసుకున్నారు.ధర్మాబాద్ లోని రవుఫ్ గో డౌన్ నుండి బియ్యాన్ని లోడ్ చేసి లక్ష్మణచందలోని హనుమంతు రెడ్డి రైస్ మిల్లుకు తీసుకెళ్లినట్లు దర్యాప్తు లో గుర్తించారు.జిల్లా ఎస్పిసూచనల మేరకు ధర్మాబాద్ లోని రఫూఫ్ గోడౌన్ పై ఎఎస్పి అవినాష్ కుమార్,ఎస్పిరాజేష్ మీనా టీం దాడి నిర్వహించి మరిన్ని పిడిఎస్ బియ్యం స్వాధీనం చేసుకున్నారు.స్థానిక గ్రామాల నుండి సేకరించిన పిడిఎస్ బియ్యాన్ని టాటా మ్యాజిక్ ఫీజర్ వాహనంలో అక్రమంగా రఫూఫ్ గోడౌన్ కు తీసుకెళ్తుండగా బిద్రేల్లీ చెక్‌పోస్ట్ వద్ద పట్టుకోవటం జరిగినది.బిద్రెల్లీలోని రఫూఫ్,వ్యక్తుల మధ్య ఆర్థిక లావాదేవీలకు సంబంధించిన ఆధారాలు కూడా లభించాయి.దీనికి గాను బాసర పోలీస్ స్టేషన్ లో ఎఫ్ఐఆర్ నమోదు చేయటం జరిగినది లక్ష్మణ్‌చందలోని హనుమంతు రెడ్డి బియ్యం మిల్లుపై జరిగిన దాడి లో కరీంనగర్ లోని సుల్తానాబాద్ కు వడ్ల తో నిండిన రెండు ట్రక్కులు కనిపించాయి.కరీంనగర్,ఇతర ప్రాంతాలకు ఇలాంటి అక్రమ రవాణాలు జరిగినట్లు రికార్డులు లలో పొందుపరిచారు.మిల్లు నుండి వివిధ రిజిస్టర్ లను స్వాధీనం చేసుకోవటం జరిగినది.బియ్యం మిల్లుల యజమానులు ప్రభుత్వం నుండి వడ్లడి కొనుగోలు చేసి,మిల్లింగ్ కోసం క్వింటాల్ కు సుమారు రూ.35 తీసుకుంటారు.మిల్లులు సేకరించిన మొత్తం వడ్లకి మిల్లింగ్ ఛార్జీలను క్లెయిమ్ చేస్తారు.అయితే,వారు దానిలో కొంత భాగాన్ని మాత్రమే వారు దానిలో కొంత భాగాన్ని మాత్రమే మిల్లింగ్ చేస్తారు.మిగిలిన ధాన్యాన్ని అక్రమంగా రవాణా చేసి చట్ట విరుద్ధంగా అమ్ముతారు.సైఫన్ చేయబడిన వడ్లకి డబ్బులు చెల్లించడానికి,మిల్లులు రఫూఫ్ వంటి ఏజేంట్ల నుండి పిడిఎస్ బియ్యాన్ని కొనుగోలు చేస్తారు.రఫూఫ్ లాంటి వారు ఈ బియ్యాన్ని గ్రామస్థుల నుండి సేకరించే గ్రామ స్థాయి ఏజెంట్ల నుండి సేకరిస్తారు.పాత పిడిఎస్ బియ్యాన్ని కొత్తగా మిల్లింగ్ చేసిన బియ్యంతో కలిపి,తిరిగి ప్రభుత్వ గోడౌన్లకు సరఫరా చేస్తారు.సీజ్ చేయబడిన మొత్తం బియ్యం దాదాపు 800 బస్తాలు(40000 కిలోలు)ఈ సందర్భంగాఎస్పిమాట్లాడుతూ జిల్లా నిర్మల్ జిల్లా గ్రామాల నుండి పిడిఎస్ రైస్ ని తక్కువ రేటుకు కొని జిల్లాలో వీరి ఆటలు సగటం లేదు అని మహారాష్ట్రలో అజ్ఞాత ప్రాంతంలో కొన్ని మిల్లుల్లో ఆ రైస్ని సన్నగా పాలిష్ చేసి తిగిరి కొన్ని బ్రాండ్ల పేరుతో అమ్మటానికి జిల్లాకి తీసుకు వస్తున్నారు.ఇట్టి వారి పైన చట్టపరంగా కఠిన చర్యలుంటాయని తెలిపారు.పిడిఎస్ బియ్యం అక్రమంగా మళ్లించడం,వడ్లని సైఫన్ చేయడంలో పాల్గొన్నా ఒక వ్యవస్థీకృత నెట్‌వర్క్ నాడుస్తుందని దర్యాప్తులో బయటపడింది.రైస్ మిల్లులు,ఏజెంట్లు,ఇతరులు ప్రమేయం ఉందని తేలింది.ఈ దర్యాప్తులో ప్రాదమికంగా దీనిలో ఇంకా ముమ్మర దర్యాపు చేసి ఇంకా చాలామంది ఆక్రమార్కులని బయటకు తీయటం జరుగును అని తెలియజేశారు.ఈ కేసు లో ఇంకా లోతుగా విచారణ కోసం బైంసా ఎఎస్పి అవినాష్ కుమార్,నీ నియమించి దీని వెనుక ఎవరున్నారో తెలసుకుని చట్టపరంగా చర్యలు తీసుకోవటం జరుగుణాని తెలియజేశారు.చాక చక్యంగా వ్యవరించిన ప్రత్యేక టీం లో పనిచేసినటువంటి పోలీస్ సిబ్బందిని జిల్లా ఎస్పిప్రత్యేకంగా అభినందించారు.

## మెరుగైన పారిశుద్ధ్యం,పచ్చదనం పెంపొందేలా చర్యలు



**ప్రజాపక్షం/నిర్మల్ ప్రతినిధి :** పట్టణ,గ్రామీణ ప్రాంతాలలో మెరుగైన పారిశుద్ధ్యం,పచ్చదనం పెంపొందేలా చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ అధికారులను ఆదేశించారు.సోమవారం ఖానాపూర్ మున్సిపాలిటీ పరిధిలోని 10వ వార్డులో కలెక్టర్ పర్యటించి,నిర్వహిస్తున్న పారిశుద్ధ్యాన్ని పరిశీలించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ,ఫిబ్రవరి 10 నుంచి ఈ నెల 15వ తేదీ వరకు జిల్లాలో ప్రత్యేక పారిశుద్ధ్య కార్యక్రమాలను నిర్వహిస్తున్నట్లు తెలిపారు.ప్రతి వార్డుల్లో మురికి కాలువలను ఎప్పటికప్పుడు శుభ్రపరచాలన్నారు.పారిశుద్ధ్య కార్మికులు మురికి కాలువలను శుభ్రం చేసిన తర్వాత ఆయా వార్డులోని ప్రజలతో సంబంధిత రిజిస్టర్ లో సంతకాన్ని తీసుకోవాలన్నారు.వార్డులో నిర్వహిస్తున్న పారిశుద్ధ్య కార్యక్రమాలు,మెరుగైన పారిశుద్ధ్య కార్యక్రమాలు,మెరుగైన పారిశుద్ధ్య నిర్వహణలో ప్రజల సహకారం అవసరమన్నారు.తడి,పొడి,చెత్తను వేరుగా సేకరించి చెత్త బండ్లలో వేయాలని,పరిశుభ్రంగా ఉంటే ఆరోగ్యకరమైన జీవితాన్ని పొందవచ్చునన్నారు.ఎప్పటికప్పుడు పిచ్చి మొక్కలు,పొదలను తొలగించే విధంగా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు.9వ వార్డు సమీపంలో గల కుంటను కలెక్టర్ పరిశీలించి,మురికి నీరు నిలువ ఉండకుండా చర్యలు తీసుకోవాలన్నారు.కుంటలో మురికి నీరు నిల్వ ఉండి దోమలు వ్యాపిస్తున్నాయని స్థానికులు కలెక్టర్ దృష్టికి తీసుకురాగా,సమస్యను పరిష్కరిస్తామని కలెక్టర్ హామీ ఇచ్చారు.అనంతరం మస్కాపూర్ కెజిబివిపాఠశాలను కలెక్టర్ సందర్శించారు.కెజిబివి లోని వంటగది,సరుకుల నిల్వగది,విద్యార్థుల వసతి గృహాలను తనిఖీ చేశారు.కెజిబివిపరిసరాల్లో నిరంతరం పారిశుద్ధ్యతని కొనసాగించాలన్నారు.పాఠశాల ఆవరణలో అందమైన మొక్కలను నాటాలని,విద్యార్థులకు మెనూ ప్రకారం నాణ్యమైన రుచికరమైన భోజనాన్ని అందించాలన్నారు.తరగతి గదిలో విద్యార్థులను పలు సబ్జెక్టుల్లో ప్రశ్నలు అడిగి జవాబులు రాబట్టారు.విద్యార్థులు సమాధానాలు చెప్పడంతో విద్యార్థులను కలెక్టర్ అభినందించారు.అనంతరం సత్తెనపల్లి గ్రామ పంచాయతీ కార్యాలయ ఆవరణలో చేపట్టిన శ్రమదాన కార్యక్రమంలో అధికారులతో కలిసి కలెక్టర్ పాల్గొని పిచ్చి మొక్కల్ని తొలగించి,పరిసరాలను శుభ్రం చేశారు.నేటి నుంచి ఈ నెల 15వ తేదీ వరకు జిల్లాలో ప్రత్యేక పారిశుద్ధ్య కార్యక్రమంలో భాగంగా ప్రభుత్వ కార్యాలయాల్లో అధికారులందరూ శ్రమదాన కార్యక్రమాలను చేపట్టి,కార్యాలయాలను,కార్యాలయ పరిసరాలను శుభ్రపరచుకోవాలన్నారు.నర్సరీ నిర్వహణకు సంబందించిన రిజిస్టర్ ను తనిఖీ చేశారు.ఈ కార్యక్రమాలలో డిఇఒపి.రామారావు,డిపిఒ శ్రీనివాస్,ఖానాపూర్ఖ మున్సిపల్ కమిషనర్ జాదవ్ కృష్ణ,తహసీల్దార్ సుజాత,సిపిఒ జీవరత్నం,ఎంపిడిఒ సునీత,ఎంపిఒరత్నాకర్,కెజిబివి ప్రధానోపాధ్యాయులు సునీత,విద్యార్థులు,ప్రజలు,అధికారులు,సిబ్బంది,తదితరులు పాల్గొన్నారు.

## ఐటిఐలో అడ్వాన్స్ టెక్నాలజీ సెంటర్

- ఆరు ట్రేడులతో యువతకు ఉపాధి శిక్షణ తరగతులు
- ఎటిసి సెంటర్ నిర్మాణ పనులు త్వరగా పూర్తి చేయాలి
- పనులు పరిశీలించిన ప్రిన్సిపల్ సెక్రటరీ సంజయ్ కుమార్

**ప్రజాక్షం/గోదావరిఖని :** రామగుండం పట్టణంలోని ఐ.టి.ఐ. సెంటర్ ప్రాంగణంలో చేపడ్తున్న అడ్వాన్స్ టెక్నాలజీ సెంటర్(ఎటిసి) భవన నిర్మాణ పనులను నాణ్యతతో వేగవంతంగా పూర్తి చేయాలని లేబర్, ఎంప్లాయిమెంటు రాష్ట్ర ప్రిన్సిపల్ సెక్రటరీ సంజయ్ కుమార్ అధికారులను ఆదేశించారు. సోమవారం ఐ.టి.ఐ. ప్రాంగణంలోని ఎటిసిసెంటర్ నిర్మాణ పనులను పెద్దపల్లి జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్షతో కలిసి ఆయన పరిశీలించారు. 6 ట్రేడులతో యువతకు ఉపాధి శిక్షణ అందించేందుకు నిర్మిస్తున్నఎటిసి భవన నిర్మాణ పనులు త్వరగా పూర్తి చేసి పరికరాలు అమర్చి అందుబాటులోకి తీసుకురావాలన్నారు. పరికరాలు ఐ.టి.ఐ.కి చేరుకున్నందున వాటిని అమర్చి త్వరగా యువతకు శిక్షణ తరగతులు ప్రారంభించాలన్నారు. అనంతరం ఎటిసి సెంటర్ ప్రాంగణంలో కలెక్టర్‌తో కలిసి ప్రిన్సిపల్ సెక్రటరీ మొక్కలు నాటారు. ఉన్నతాధికారుల వెంట పెద్దపల్లి ఆర్‌డిఒ బి.గంగయ్య, ఐ.టి.ఐ. ప్రిన్సిపాల్ ఈసారపు సురేందర్, పలువురు అధికారులు, శిక్షకులు ఉన్నారు.



# ఉత్తర తెలంగాణకు కాంగ్రెస్ అన్యాయం..



ప్రజాపక్షం/బైంసా:ఉత్తర తెలంగాణకు అన్యాయం చేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వానికి ఎన్నికల్లో తగిన బుద్ధి చెప్పి,ఎమ్మెల్సీ ఎన్నికల్లో బిజెపి అభ్యర్థులను గెలిపించాలని ఎమ్మెల్యే పవార్ రామరావ్ పటేల్ సూచించారు.సోమవారం బైంసా పట్టణంలోని ఎస్.ఎస్ జిన్నింగ్ ఫ్యాక్టరీ ఎమ్మెల్సీ ఎన్నికల నేపథ్యంలో బిజెపి నాయకులతో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు.ఉత్తర తెలంగాణ నుంచి ఒకే ఒక మంత్రి పొన్నం ప్రభాకర్ ఉన్నారని,మిగతా మంత్రులంతా దక్షిణ తెలంగాణ వారేనని,దీంతో తెలంగాణ ప్రాంతం అభివృద్ధిలో వెనుక బడుతుందని అన్నారు.ప్రతి కార్యకర్త ఎన్నికలను ప్రతిష్టాత్మకంగా తీసుకోవాలన్నారు.ముధోల్ నియోజకవర్గంలో 4890 మంది పట్టభద్రుల ఓటర్లు ఉన్నారని,25 మంది ఓటర్లకు ఒక ఇన్చార్జిగా నియమించి బాధ్యతలు అప్పజెప్పడం జరుగుతుందన్నారు.దూర ప్రాంతాల్లో ఉన్న ఓటర్లను సైతం పిలిపించి వారు ఓటు హక్కును వినియోగించుకునేలా ఇంచార్జిలు కృషి చేయాలన్నారు.ముధోల్ కు చెందిన సంతోష్ 285 మంది పట్టభద్రులకు ఓటు హక్కు కల్పించడంలో కృషి చేయడంతో వారిని అభినందించారు.బైంసా పట్టణంలో తాజా మాజీ కౌన్సిలర్లు తొమ్మిది మంది బాధ్యతగా తీసుకొని పట్టభద్రులను కలిసి,బిజెపి అభ్యర్థులకు ఓటు వేసేలా పాటుపడాలన్నారు.నియోజకవర్గంలో 90 శాతం ఓట్లు బిజెపి అభ్యర్థులకు వచ్చేలా కృషి చేయాల్సిన బాధ్యత స్థానిక నాయకత్వంపై ఉందన్నారు.ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పాలనతో ప్రజలు విసుగు చెందారని,రాబోయేది బిజెపి ప్రభుత్వమేనని వచ్చే ఎన్నికల్లో తెలంగాణ గడ్డపై కాషాయ జెండా ఎగరడం ఖాయమన్నారు.ఉపాధ్యాయులు బిజెపి పక్షాన ఉన్నారని,ప్రభుత్వం వారికి ఇచ్చిన హామీలు నెరవేర్చడం లేదన్నారు.స్థానికసంస్థలఎన్నికల్లోగెలవాలంటే,ఎమ్మెల్సీ ఎన్నికల్లోవిజయబావుటా ఎగురవేయాలన్నారు.పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి అంజిరెడ్డి,ఉపాధ్యాయ ఎమ్మెల్సీ అభ్యర్థి కొమురయ్య ను గెలిపించాలన్నారు.

**నూతనంగాఎన్నికైన మండలఅధ్యక్షులకు సన్మానం..**

ఇటీవల బిజెపి పార్టీ నూతన మండల అధ్యక్షులను,ఎన్నుకోవడంతో వారిని ఎమ్మెల్యే,జిల్లా అధ్యక్షుడు అంజు కుమార్ రెడ్డి సన్మానించారు.కుబీర్ మండల అధ్యక్షుడిగా ఎన్నికైన యేషాల దత్తాత్రి, ముధోల్ మండల అధ్యక్షుడిగా ఎన్నికైన కోరిపోతన్న,బైంసా మండల అధ్యక్షురాలిగా ఎన్నికైన సిరం సుష్మ రెడ్డి,తానూర్ మండల అధ్యక్షునిగా ఎన్నికైన లక్ష్మారెడ్డిని సత్కరించారు.ఈ కార్యక్రమాల్లో బిజెపి ఎమ్మెల్సీ ఎన్నికల ఇంచార్జ్ హరి నాయక్,జిల్లా ప్రధాన కార్యదర్శి పైడిపెల్లి గంగాధర్,రాష్ట్ర కార్యవర్గ సభ్యులు నారాయణరెడ్డి,నియోజకవర్గ కన్వీనర్ తాడేవార్ సాయినాథ్,మాజీ కౌన్సిలర్లు,మాజీ ప్రజా ప్రతినిధులు,నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఆర్మూర్‌లో పర్యటించిన త్రిపుర రాష్ట్ర గవర్నర్



ప్రజాపక్షం /ఆర్మూర్ :త్రిపుర రాష్ట్ర గవర్నర్ ఇంద్రసేనారెడ్డి సోమవారం ఆర్మూర్ నియోజకవర్గంలో పర్యటించారు. అంకాపూర్‌లోని లాలన వృద్ధాశ్రమాన్ని సందర్శించి సీనియర్ సిటిజన్స్‌తో కాసేపు ముచ్చటించారు. అనంతరం మునిసిపల్ కేంద్రంలోని ప్రసిద్ధ పుణ్య క్షేత్రం సిద్ధులగుట్టను దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ సభ్యులు ఆయనకు ఘనంగా స్వాగతం పలికారు. అంతకు ముందు ఆలూరు మండలం గుత్ప గ్రామంలోని అపురూప వెంకటేశ్వర స్వామి దేవాలయాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా త్రిపుర రాష్ట్ర గవర్నర్ ఇంద్రసేనారెడ్డి మాట్లాడుతూ భారతదేశంలోని టెంపుల్ టూరిజాన్ని మరింత అభివృద్ధి చేయాల్సిన అవసర ముందన్నారు. కార్యక్రమంలో ఆర్మూర్ ఎమ్మెల్యే పైడి రాకేష్ రెడ్డి, జాతీయ పసుపుబోర్డు ఛైర్మన్ పల్లె గంగారెడ్డి, జిల్లా అధ్యక్షుడు దినేష్, మాజీ అధ్యక్షుడు పెద్దోళ్ల గంగారెడ్డి, సీనియర్ నాయకులు అల్జాపూర్ శ్రీనివాస్, తదితరులున్నారు.



మాక్లూర్ :త్రిపుర గవర్నర్ నల్లు ఇంద్రసేనారెడ్డి మాక్లూర్ మండలంలోని అపురూప వెంకటేశ్వర స్వామి వారిని సోమవారం దర్శించుకున్నారు. వీరి వెంట ఆర్మూర్ ఎమ్మెల్యే పైడి రాకేష్‌రెడ్డి, పసుపు బోర్డు ఛైర్మన్ పల్లె గంగారెడ్డి, బిజెపి జిల్లా అధ్యక్షుడు దినేష్ కులాచారి, బిజెపి నాయకులు అధికారులు ఉన్నారు.

## అధికారం చేపట్టే వరకు విశ్రమించవద్దు



ప్రజాపక్షం/నిజామాబాద్ ప్రతినిధి:ఢిల్లీలో ఎగిరిన కాషాయ గల్లీలో ఎగిరే వరకు విశ్రమించవద్దని అర్బన్ ఎమ్మెల్యే ధన్‌పాల్ సూర్యనారాయణ అన్నారు. సోమవారం బిజెపి అర్బన్ శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన గ్రాడ్యుయేట్, ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల వర్క్‌షాప్ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా అర్బన్ ఎమ్మెల్యే ధన్‌పాల్ సూర్యనారాయణ విచ్చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఉమ్మడి కరీంనగర్, ఆదిలాబాద్, నిజామాబాద్, మెదక్ పట్టభద్రుల, ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికలను కార్యకర్తలు ప్రతిష్టాత్మకంగా తీసుకోవాలన్నారు. ఢిల్లీలో ఎగిన కాషాయ జెండా గల్లీలో ఎగిరే వరకు ప్రతి కార్యకర్త శక్తి వంచన లేకుండా పని చేయాలని పిలుపునిచ్చారు. గత ప్రభుత్వం బిఆర్ఎస్, ప్రస్తుతం కాంగ్రెస్ ప్రభుత్వం నిరుద్యోగులకు నిండా ముంచాయన్నారు. గత ప్రభుత్వం 3 వేల నిరుద్యోగ భృతి అంటే కాంగ్రెస్ 4 వేలు ఇస్తామని నిరుద్యోగులను మోసం చేశాయన్నారు. హైదరాబాద్ యూత్ డిక్లరేషన్‌లో ఏ ఒక్క హామీ నెరవేర్చటంలో కాంగ్రెస్ విఫలమైందన్నారు. ప్రభుత్వ ఉద్యోగుల సమస్యలపై ప్రశ్నిస్తే కాంగ్రెస్ కేసులు పెడుతుందని మండిపడ్డారు. 317 జిఓ, ప్రమోషన్ రిటైర్మెంట్ బెనిఫిట్స్ విషయంలో ఉద్యోగులు నానా ఇబ్బందులు పడుతుంటే ప్రభుత్వానికి చీమ కుట్టినట్లు కూడా లేదన్నారు. ప్రశ్నించే గొంతుకలైన పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి అంజిరెడ్డిని, టీచర్ ఎమ్మెల్సీ అభ్యర్థి మల్కా కొమురయ్యను భారీ మెజార్టీతో గెలిపించే దిశగా కార్యకర్తలు పని చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో బిజెపి జిల్లా అధ్యక్షులు దినేష్ పటేల్ కులాచారి, బిజెపి జిల్లా అధ్యక్షులు నాగోల్ల లక్ష్మీ నారాయణ, బిజెపి ఎమ్మెల్సీ ఎన్నికల ఇన్‌చార్జి కొండా ఆశన్న, అసెంబ్లీ కోకన్వీనర్ నారాయణ యాదవ్, మండల అధ్యక్షులు, నాయకులు పాల్గొన్నారు.



## కన్నుల పండువగా శ్రీలక్ష్మీ నరసింహా స్వామి కల్యాణం

ప్రజాపక్షం/ఎడపల్లి:ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన జాన్కంపేట్ శ్రీ లక్ష్మి నరసింహస్వామి ఆలయంలో బ్రహ్మోత్సవాల్లో భాగంగా సోమవారం సాయంత్రం స్వామి వారి కల్యాణం కన్నుల పండువగా కొనసాగింది. ఈ మేరకు ఆలయ ఆవరణలో స్వామి వారి కల్యాణ మహోత్సవ కార్యక్రమం నిర్వహించారు. వేదపండితుల మంత్రోచ్ఛారణల మధ్య స్వామి వారికి లక్ష్మి దేవితో వివాహ వేడుకలు నిర్వహించారు. ఈ మహోత్సవానికి వివిధ గ్రామాల నుంచి భక్తులు అధిక సంఖ్యలో హాజరై స్వామి వారి దీవెనలు పొందారు. ముందుగా సతీసమేతుడైన స్వామివారిని పల్లకిలో బాజాభజంత్రీల మధ్య కల్యాణ మండపానికి తీసుకవచ్చారు. లక్ష్మి నరసింహస్వామి వారికి ఆలయ ఈఓ, గ్రామస్తులు పట్టు వస్త్రాలు సమర్పించారు. అనంతరం తాళికట్టు కార్యక్రమం నిర్వహించారు. అలాగే యజ్ఞం హోమం నిర్వహించారు. అనంతరం శ్రీ లక్ష్మి నరసింహ స్వామి వారి ఉత్సవ విగ్రహాలతో పల్లకి సేవ నిర్వహించారు. అనంతరం పోలీస్ కానిస్టేబుల్ జిలకర ప్రసాద్ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం చేపట్టారు. జిలకర ప్రసాద్ గత 15ఏండ్లుగా నిరంతరాయంగా అన్నదాన కార్యక్రమం చేపట్టడం పట్ల గ్రామస్తులు, పెద్దలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. బ్రహ్మోత్సవాల్లో భాగంగా ఎల్లుండి స్వామి వారి రథోత్సవం, గురువారం కుస్తీ పోటీలు, చక్రతీర్థం(జాతర)తో శ్రీ లక్ష్మీ నరసింహస్వామి జాతర బ్రహ్మోత్సవాలు ముగుస్తాయి.

## జాతరను తలపిస్తున్న మోర్తాడ్ మార్కెట్



ప్రజాపక్షం/మోర్తాడ్:నిజామాబాద్ జిల్లా మోర్తాడ్ మండల కేంద్రంలో ప్రతి ఆది వారం జరుగుతున్న మార్కెట్ జాతరను తలపిస్తుంది. ప్రతి ఆదివారం ఇక్కడి సంతకు నిజామాబాద్, ఆర్మూర్, పెర్కిట్, నిర్మల్, మెట్పల్లి, కోరుట్ల తదితర గ్రామాల నుంచి వ్యాపారస్తులు వివిధ రకాల వ్యాపారాలు చేయడానికి వస్తుంటారు. ఇక్కడికి సుదూర ప్రాంతాల నుంచి బట్టల వ్యాపారస్తులు కూడా వచ్చి బట్టల వ్యాపారం చేస్తుంటారు. అలాగే మండలంలోని వివిధ గ్రామాల నుంచి రైతులు పండిస్తున్న వివిధ రకాల కూరగాయాలు మార్కెట్‌కి తీసుకవచ్చి అమ్ముతారు. ప్రతి ఆదివారం ఈ మార్కెట్‌కు వేల సంఖ్యలో ప్రజలు వచ్చి బట్టలు, కూరగాయాలు, వివిధ రకాల వస్తువులను కొనుక్కొని వెళ్లడానికి వచ్చే ఆయా గ్రామాల ప్రజలు సంతోషం వ్యక్తం చేస్తున్నారు. అలాగే ఇక్కడికి వచ్చిపోయే వ్యాపారస్తులకు మోర్తాడ్ గ్రామ పంచాయతీ అధికారులు మంచినీటి సౌకర్యం కోసం ట్యాంకును ఏర్పాటు చేశారు. అలాగే గ్రామ ప్రజలు తమకు పూర్తి సహాయ సహకారాలు అందిస్తున్నారని గ్రామస్తులు, వివిధ గ్రామాల నుంచి వస్తున్న వ్యాపారస్తులు మోర్తాడ్ గ్రామ పంచాయతీ అధికారులకు, గ్రామస్తులకు కృతజ్ఞతలు తెలిపారు.

## ఛత్రపతి శివాజీ విగ్రహ ప్రతిష్టాపనకు విరాళం



ప్రజాపక్షం / నందిపేట్ :నందిపేట్ మండలంలోని బజార్ కొత్తూరు గ్రామంలో ఛత్రపతి శివాజీ యూత్ ఆధ్వర్యంలో నిర్మిస్తున్న విగ్రహ ప్రతిష్టాపన కొరకు నందిపేట్ మండల భారత రాష్ట్ర సమితి పార్టీ అధ్యక్షులు మచ్చర్ల సాగర్ రూ. 50 వేల 111 విరాళంగా నిర్మాణ కమిటీకి సోమవారం అందజేశారు. కార్యక్రమంలో బాబు రాజ్, ముత్యం, శ్రీనివాస్, గణేష్, సంతోష్, రాజేందర్, సాగర్, తదితరులు పాల్గొన్నారు.

## పోలింగ్ కేంద్రాల పరిశీలన



ప్రజాపక్షం/లోకేశ్వరం;లోకేశ్వరం మండలంలోని మన్మద్ రాజుర గ్రామాలలోని స్థానిక సంస్థల పోలింగ్ బూతులను ఎంపిడిఓ వెంకట రమేష్ ఎంపిఓ సోలామన్ రాజ్ ఎపిఓ జగన్ పరిశీలించడం జరిగింది.అలాగే ఈ నెలలో స్పెషల్ డ్రైవ్ కార్యక్రమం 10 తేదీ నుండి 15వ తేదీ వరకు కార్యక్రమం ఉంటుందని కలెక్టర్ ఆదేశానుసారం గ్రామాల్లోని స్వచ్ఛతపై పరిశీలన నర్సరీ మొక్కల పెంపకం తడి చెత్త పొడి చెత్త కార్యక్రమాలు పరిశీలించడం గ్రామాల్లోని మురికి కాలువల శుభ్రతపై పరిశీలించడం జరుగుతుందని తెలియజేశారు.

## ఆర్ ఎంపి అసోసియేషన్ జిల్లా క్యాలెండర్ ఆవిష్కరణ..



ప్రజాపక్షం/కుంటాల :గ్రామీణ ప్రాంతాల్లో పేద ప్రజలకు ప్రథమ చికిత్సల అందిస్తున్న ఆర్ఎంపి లకు శిక్షణను అందించి గుర్తింపు నివ్వాలని అసోసియేషన్ డివిజన్ అధ్యక్షుడు మోహన్ విజ్ఞప్తి చేశారు.సోమవారం కుంటాల మండల కేంద్రంలో నిర్వహించిన ఆర్ఎంపీల సమావేశంలో జిల్లా క్యాలెండర్ ఆవిష్కరించిన తర్వాత వారు మాట్లాడారు.రాష్ట్ర ప్రభుత్వం శిక్షణను కల్పించకపోవడానికి తోడు టీఎంసీ దాడులతో అక్రమ కేసులు బనాయిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.ప్రభుత్వం తక్షణమే స్పందించి శిక్షణను అందించి గుర్తింపు నివ్వాలని కోరారు.ఈ కార్యక్రమంలో కుంటాల మండల అధ్యక్షుడు ఆర్ల నవీన్,ఉపాధ్యక్షుడు సురేష్ మాజీ అధ్యక్షుడు రమేష్,శ్రీనివాస్,రవి కుమార్,రాజు రాయ్ పాల్గొన్నారు.

## నిర్మల్‌లో ప్రత్యేక పారిశుద్ధ్య కార్యక్రమాలు



**ప్రజాపక్షం/నిర్మల్ టౌన్:**నేటి నుంచి జిల్లాలో ప్రత్యేక పారిశుద్ధ్య కార్యక్రమాలు ప్రారంభమయ్యాయి.ఈ కార్యక్రమాలు ఈ నెల 15వ తేదీ వరకు అధికారులు నిర్వహించనున్నారు.ఈ ప్రత్యేక పారిశుద్ధ్య కార్యక్రమాల్లో భాగంగా,ఈ రోజు నిర్మల్ పట్టణంలోని న3వ వార్డు రామ్ రావ్ బాగ్,33వ వార్డు భాగ్యనగర్ కాలనీలో స్వచ్ఛత కార్యక్రమాలు నిర్వహించారు.ఈ సందర్భంగాఆ మెప్మా సంఘాల మహిళలు రోడ్డుపై చెత్తను తొలగించారు.పారిశుద్ధ్య కార్మికులు మురికి కాలువల్లోని చెత్తను తొలగించి శుభ్రం చేశారు.మురికి కాలువల వెంబడి బ్లీచింగ్ పౌడర్ ని చల్లారు.ఆయా వార్డుల్లో పరిశుద్ధంపై ప్రజలకు అవగాహన కలిగే ర్యాలీలను నిర్వహించారు.వార్డు ప్రజలతో అధికారులు మాట్లాడుతూ వ్యక్తిగత,పరిసరాల పరిశుభ్రత ఆవశ్యకతను వివరించారు.ఇండ్లలో తప్పనిసరిగా తడి పొడి చెత్తను వేరువేరుగా సేకరించాలన్నారు.పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవడం వల్ల వ్యాధులు ప్రబలకుండా ఉంటాయన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల కమిషనర్ జగదీశ్వర్ గౌడ్, ప్రత్యేక అధికారి మోహన్ సింగ్ ,మెప్మా పిడి సుభాష్,శానిటరీ ఇన్స్ పెక్టర్ దేవదాసు, ఇతర అధికారులు, సిబ్బంది,పాల్గొన్నారు.

## అనుమతి లేకుండా ఇసుక రవాణా చేస్తే చర్యలు తప్పవు



**ప్రజాపక్షం/నిజామాబాద్ ప్రతినిధి :** ప్రభుత్వ అనుమతులు లేకుండా అక్రమంగా ఇసుక రవాణా చేస్తే ట్రాక్టర్ యజమానులపై డ్రైవర్లపై కఠిన చర్యలు తీసుకుంటామని మండల రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ కాస గంగారాజం అన్నారు. సోమవారం సిరికొండ మండలంలోని కొండూర్ శివారులోని మధ్యల వాగు బ్రిడ్జి వద్ద కొంతమంది వ్యక్తులు ప్రభుత్వ అనుమతి లేకుండా దొంగతనంగా ఇసుకను తరలిస్తున్నారనే సమాచారం రావటంతో అట్టి వ్యక్తులను రెవెన్యూ ఆర్ఐ కాస గంగారాజం తన సిబ్బందితో కలిసి రెండు ట్రాక్టర్లను పట్టుకుని స్థానిక పోలీస్‌స్టేషన్‌లో అప్పగించినట్లు తెలిపారు. ట్రాక్టర్లను పంచనామా నిర్వహించి స్వాధీనపర్చుకుని కేసు నమోదు చేసినట్లు స్టేషన్ హౌస్ ఆఫీసర్ బాల్‌సింగ్ తెలిపారు. ట్రాక్టర్లు సర్పల్లి తండాకు చెందిన మలావత్ బాలాజీ, భాస్కర్‌లకు సంబంధించినవని డ్రైవర్ పిట్ల రాజు ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకునిపోలీస్‌స్టేషన్‌లో ఉంచినట్లు తెలిపారు. ఇకపై ఎవరైనా ప్రభుత్వ అనుమతి లేకుండా అక్రమంగా ఇసుకను రవాణా చేసినట్లయితే వారిపై కఠినమైన చర్యలు తీసుకుంటామని ఎస్‌హెచ్‌ఓ బాల్‌సింగ్ ఆర్‌ఐలు తెలిపారు.

## ఆధ్యాత్మికతతోనే మానసిక ప్రశాంతత..బోథ్ ఎమ్మెల్యే..



**ప్రజాపక్షం/తలమడుగు:**ఆధ్యాత్మిక తోనే మానసిక ప్రశాంతత చేకూరుతుందని బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్ అన్నారు.సోమవారం మండలంలోని నందిగామ గ్రామంలో జరుగుతున్న నంది శివాలయం ప్రారంభోత్సవం శివుని విగ్రహ ప్రతిష్ఠాపన కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా బోథ్ ఎమ్మెల్యే హాజరయ్యారు.ఈ సందర్భంగా నందిగామ గ్రామస్తులు ఎమ్మెల్యే కు ఘన స్వాగతం పలికారు.మహిళలు ఎమ్మెల్యే కు హారతి పట్టి స్వాగతించారు.ఆలయానికి విచ్చేసిన ఎమ్మెల్యేను సామాజిక కార్యకర్త మౌనిష్ రెడ్డి శాలువతో సన్మానించి స్వాగతం పలికారు.ఈనంతరం పూజలో పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు.కార్యక్రమానికి విచ్చేసిన ఎమ్మెల్యే కు గ్రామస్తులు ఆలయ సభ్యులు ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్ మాట్లాడుతూ ఆధ్యాత్మికత మానసిక ప్రశాంతత గ్రామ అభివృద్ధి చెందుతుందని ఆ దేవుడి దయ ఆశీర్వాదం లేనిది గ్రామ అభివృద్ధి చెందదని అన్నారు.ఆ శివుని ఆశీర్వాదం మన గ్రామంపై నియోజకవర్గంపై ఎల్లప్పుడూ ఉండాలని శివుని ఆశీస్సులతో నియోజకవర్గాన్ని మరింత అభివృద్ధి చేస్తానని అన్నారు.ఈ కార్యక్రమంలో బోథ్ నియోజకవర్గ అధికార ప్రతినిధి మొట్టే కిరణ్ కుమార్,బిఆర్ఎస్ పార్టీ మండల కన్వీనర్ తోట వెంకటేష్ గ్రామ పెద్ద ముడుపు భూమారెడ్డి కాటిపల్లి శ్రీనివాస్ రెడ్డి,కేదారేశ్వర్ రెడ్డి శశి కుమార్ నర్సింలు జంగాల పోచ్చన్న,సుదర్శన్ రెడ్డి కంది నారాయణరెడ్డి ఆయా మండలాల నాయకులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

### నిఘా నిత్రాలు.. నేల చూపులు

## నిర్లక్ష్యం నీడలో సిసి కెమెరాలు

**ప్రజాపక్షం/ఎడపల్లి:**ఒక సిసికెమెరా వందమంది పోలీసులతో సమానమని పోలీస్ అధికారులు పదే పదే చెబుతున్న మాట. సిసి కెమెరా పుటేజీలను పరిశీలించి ఎన్నో కేసులను చేదించిన సందర్భాలు ఉన్నాయి. నేరం చేసి తప్పించుకునే వారిని పట్టిస్తున్నాయి. ఎన్నో సంఘటనలకు ప్రత్యక్ష సాక్షిగా నిలుస్తున్న ఇవి నేడు నేల చూపులు చూస్తున్నాయి. అధికారుల నిర్లక్ష్యం కారణంగా నిర్వహణకు నోచుకోని పరిస్థితి నెలకొందనే విమర్శలున్నాయి. నిజామాబాద్ జిల్లా ఎడపల్లి మండలంతో పాటు గ్రామీణ ప్రాంతాల్లోని పలు గ్రామాల్లో దాతల సహకారంతో ఏర్పాటు చేశారు. అయితే నిర్వహణ లేకపోవడంతో అవి పని చేయక లక్ష్యం నీరుగారుతోంది. ఏ గ్రామాలలో ఎక్కడ ఏలాంటి సంఘటన జరిగిన తమకు సమాచారం తెలియాలని, నేరాల నియంత్రణకు ఉపయోగంగా ఉంటాయని భావించిన పోలీసులు వీటి ఏర్పాటుకు దృష్టి సారించారు. గ్రామాల్లో అవగాహన కార్యక్రమాలు నిర్వహించి దాతల సహకారంతో పెట్టించారు. వాటిని గ్రామ పంచాయతీలో కార్యాలయాల్లో అనుసందించారు. అంతేగాకుండా ప్రభుత్వ కార్యాలయాల్లో సైతం సీసీ కెమెరాలు ఏర్పాటు చేశారు. అయితే ఎడపల్లి మండల కేంద్రంలోని



తహసీల్దార్ కార్యాలయం వద్ద బయట ఏర్పాటు చేసిన సీసీ కెమెరాలు మాత్రం నేల చూపులు చూస్తున్నాయి. అక్కడ ఏర్పాటు చేసిన సీసీ కెమెరా ఊడిపోయి నేల చూపులు చూస్తుంది. ఒకటి కిందికి చూడగా, మరోకటి బూజుతో కూరుకపోయింది. అటు సంబంధిత శాఖ అధికారులు, ఇటు పోలీసులు వాటి నిర్వహణను పట్టించుకోకపోవడంతో చాలా వరకు పని చేయడం లేదు. దీంతో చోరీలు, ప్రమాదాలు జరిగినప్పుడు నిందితులను పట్టుకునేందుకు పోలీసులు ఇబ్బంది పడాల్సి వస్తదని ప్రజలు పేర్కొంటున్నారు.

## ఎరుకల గిరిజనులను ఆదుకోవాలి

కోనేరు సాయి కుమార్,

రాష్ట్ర అధ్యక్షుడు



**ప్రజాపక్షం/మోర్తాడ్:**ఎరుకల గిరిజనులను ప్రభుత్వం ఆదుకోవాలని తెలంగాణ ఎరుకల గిరిజన హక్కుల పోరాట సాధన సమితి రాష్ట్ర అధ్యక్షుడు కోనేరు సాయి కుమార్ అన్నారు. సోమవారం నిజామాబాద్ జిల్లా మోర్తాడ్ మండల కేంద్రంలో తెలంగాణ ఎరుకల గిరిజన హక్కుల పోరాట సాధన సమితి కుర్రు మండల కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా నూతన కమిటీని ఎన్నుకున్నారు. మండల అధ్యక్షులుగా సింగసారం విక్రమ్, ఉపాధ్యక్షులుగా కుర్ల భోజన్న, ప్రధాన కార్యదర్శిగా కుర్ర శ్రీనివాస్, సహాయ కార్యదర్శిగా కుర్ర రాజు, కోశాధికారిగా బండి కనకరాజు, కార్యవర్గ సభ్యులుగా సింగర్ వెంకటేష్, మక్కల పోశెట్టి, మొక్కల రంజిత్, హనుమ నరసయ్య, కావలి చిన్న గంగారాంలను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర అధ్యక్షులు సాయి కుమార్ మాట్లాడారు. గత ప్రభుత్వం సోసైటీలు ఏర్పాటు చేసుకోవడానికి అనుమతిచ్చి ఎరుకల గిరిజనులకు ఒక్క రూపాయి బడ్జెట్ కేటాయించలేదని విమర్శించారు. తమకు అరచేతిలో వైకుంఠం చూపించిన గత ప్రభుత్వానికి ఎన్నికల్లో కుర్రు సోదరులు కర్రు కాల్చి వాత పెట్టారని చెప్పారు. చెవెళ్లలో కాంగ్రెస్ పార్టీ చేఇన తీర్మానం మేరకు ఏకలవ్య కార్పొరేషన్ను ఏర్పాటు చేసినందుకు సీఎం రేవంత్ రెడ్డికి ధన్యవాదాలు తెలుపుతున్నామన్నారు. అదేవిధంగా 30ఏండ్ల నుంచి పోరాటం చేస్తున్న మాదిగ సోదరులకు సుప్రీం కోర్టు తీర్పుతో ఎస్‌సివర్గీకరణ చేసిన సిఎం, అదే సుప్రీం కోర్టు ఎస్‌టివర్గీకరణ కూడా చేయాలని కోరిందన్నారు. కావున రాష్ట్రంలో ఎస్టీలో కూడా వర్గీకరణ చేసి ఎరుకల గిరిజనులను ఆదుకోవాలని కోరారు. ఏకలవ్య కార్పొరేషన్ ఏర్పాటు చేసి పాలకవర్గం ఇంత వరకు నియమించలేదని, తక్షణం పాలకవర్గం ఇంతవరకు నియామకం చేసి వెయ్యి కోట్ల నిధులను మంజూరు చేయాలన్నారు. ఎరుకల గిరిజనుల గ్రామాల్లో కుల వృత్తిని కోల్పోయి ధీనంగా ఎదురు చూస్తున్న తమను ఆదుకోవడానికి సిఎం తక్షణం స్పందించి ప్రత్యేక నిధులను కేటాయించాలని ఆయన కోరారు.

## విద్యార్థులు కష్టపడి చదువుకోవాలి..

### అడిషనల్ కలెక్టర్ ఫైజాన్ అహ్మద్.



**ప్రజాపక్షం/కుంటాల :**ప్రభుత్వం కల్పిస్తున్న అవకాశాలను సద్వినియోగం చేసుకొని విద్యార్థులు కష్టపడి చదువుకోవాలని అడిషనల్ కలెక్టర్ ఫైజాన్ అహ్మద్ అన్నారు.సోమవారం మండలంలోని కల్లూరు గ్రామంలో గల కస్తూరుభ పాఠశాలను ఆయన పరిశీలించారు.బేటి బచావో బేటి పడావో మాసోత్సవాల్లో భాగంగా విద్యార్థులకు గుడ్ టచ్ బ్యాడ్ టచ్ పై అవగాహణ కల్పించారు.అనంతరం అంగన్వాడీ కేంద్రాన్ని ఆకస్మీకంగా తనిఖీ చేశారు.అంగన్‌వాడీ కేంద్రాల్లో చిన్నారులకు నిర్వహించాలని,చక్కటి నాణ్యమైన భోజనం అందించాలని సూచించారు.రికార్డులను పరిశీలించారు.ఈ కార్యక్రమంలో ఎంపిడిఒ లింబాద్రి,ఎంపిఒ రహీం,అధ్యాపకులు పాల్గొన్నా రు.

## ఉన్నత పాఠశాలలను సందర్శించిన కళాశాల అధ్యాపకులు

**ప్రజాపక్షం/దిల్వార్పూర్ :**మండల కేంద్రంలోని స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాల అధ్యాపకులు సోమవారం రోజున చిట్యాల్,దిలావర్‌పూర్ ఉన్నత పాఠశాలలను సందర్శించి ప్రభుత్వ జూనియర్ కళాశాలలో నాణ్యమైన ఉచిత విద్యతో పాటు ఉచిత పాఠ్య పుస్తకాలు,స్కాలర్షిప్ సౌకర్యం కలదు.ఎంసెట్ ,నీట్ వంటి పోటీ పరీక్షలకు శిక్షణను కూడా ఇవ్వడం జరుగుతుందని,తెలుగు ఇంగ్లీష్ మాధ్యమాలలో బోధన కొనసాగుతుందని పదవ తరగతి విద్యార్థులకు వివరించడం జరిగింది.ఈ కార్యక్రమంలో అధ్యాపకులు అనసూయ,శ్రీలత పాల్గొన్నారు.

## అర్చకుడిపై దాడి హేయమైన చర్య...

### దుండగులను కఠినంగా శిక్షించాలి...

**ప్రజాపక్షం/బాసర:**కలియుగ దైవం శ్రీ చిలుకూరి బాలాజీ వెంకటేశ్వర స్వామి ఆలయ ప్రధాన అర్యకులు సౌందర్ రాజన్ పై జరిగిన దాడిని తీవ్రంగా ఖండిస్తూన్నామని,భగవంతుని ఆరాధనలో నిత్యం లోక సమస్త సుఖినోభవంతు అని ప్రార్థిస్తూ అనునిత్యం సమాజ శ్రేయస్సు కోసం హైందవ ధర్మం కోసం పోరాడుతున్న సౌందర్ రాజన్ మీద దాడి చాలా అమానుషమైన చర్య అని బాసర సరస్వతి అమ్మవారి ఆలయ ప్రధాన అర్చకుడు,ఆలయ ఉద్యోగ సంఘం అధ్యక్షుడు సంజీవ్ పూజారి,ప్రధాన కార్యదర్శి నవీన్ శర్మ అన్నారు.సోమవారం ప్రకటనలు వారు మాట్లాడుతూ ఈ అమానుష చర్యకు పాల్పడ్డ దుండగులను వెంటనే అరెస్ట్ చేయాలని ఆలయ అర్చకులపై ఇలాంటి దాడులు జరగకుండా చూడాలని డిమాండ్ చేశారు.లేకపోతే రాష్ట్ర వ్యాప్తంగా అర్యకుల ఆధ్వర్యంలో తీవ్ర పరిణామాలు ఉంటాయని హెచ్చరించారు.

## అర్హులందరికీ సంక్షేమ ఫలాలు అందేలా చూడాలి

### ఎఐఎంఐఎం రాష్ట్ర అధ్యక్షులు మహ్మద్ పాషా

**ప్రజాపక్షం/నిజామాబాద్ ప్రతినిధి:**రాష్ట్రంలోని అర్హులందరికి సంక్షేమ ఫలాలు అందేలా చూడాలని ఎఐఎంఐఎం రాష్ట్ర అధ్యక్షులు మహ్మద్ పాషా డిమాండ్ చేశారు. సోమవారం ఆల్ ఇండియా మజ్లిస్ఇఇంక్విలాబ్ఇమిల్లత్ (ఎఐఎంఐఎం) ఆధ్వర్యంలో జిల్లా కలెక్టరేట్‌లో అదనపు కలెక్టర్ కిరణ్‌కుమార్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ అర్హులైన మహిళలకు జీవనోపాధి కింద కుట్టుమిషన్స్, రైతులకు రుణాలు, నిరుపేదలకు రేషన కార్డులు వెంటనే అందించాలన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికలలో ఇచ్చిన హామీలను అమలు చేయాలని కోరారు. కుట్టు పనులు వచ్చిన వారు కుట్టుమిషన్లు లేక ఆర్థిక ఇబ్బందులను ఎదుర్కొంటున్నారని, రైతులకు బ్యాంకులు రునాలు ఇవ్వనందున రైతులు పంటలు పండించటానికి అప్పుల ఊబిలో కూరుకపోతున్నారన్నారు. సామాన్య ప్రజలు రేషన్ కార్డులు లేక ఇబ్బందులకు గురికావల్సి వస్తుందన్నారు. రాష్ట్రంలోని అర్హులందరికి తక్షణమే సంక్షేమ ఫలాలు అందించాలని ఈ సందర్భంగా డిమాండ్ చేశారు. కార్యక్రమంలో రాష్ట్ర సెక్రటరీ అబ్దుల్ హాలీం, జిల్లా ప్రతినిధులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# సేంద్రియ ఎరువుల వాడకంపై రైతులకు అవగాహన






**ప్రజాపక్షం/చందుర్తి :** మండల కేంద్రంలోని పురగిటి క్షత్రియ పెరిక సంఘ భవనంలో సోమవారం మండల రైతులకు సేంద్రియ ఎరువుల వాడకం పై అవగాహణ కార్యక్రమం ఏర్పాటు చేశారు.అగ్రికల్చర్ సైంటిస్టు పి.వి రాజు,విశ్వ ఆగ్రోటెక్ బయోటెక్ కంపెనీ ప్రతినిధి సుభాష్ లు సేంద్రియ ఎరువుల వాడకం వల్ల కలిగే లాభాలు,రసాయన ఎరువుల వాడకం వల్ల కలిగే నష్టాలను గురించి రైతులకు వివరించారు.న్యూట్రిచ్ కంపోస్ట్ ఎరువుల తయారీ, వాడకం గురించి వివరిస్తూ ,రైతులకు ప్రొజెక్టర్ తో విజువల్ ప్రజంటేషన్ ఇచ్చారు. రిటైర్డ్ ఏడిఏ రాజేశ్వర్ మాట్లాడుతూ గతం లో సేంద్రియ ఎరువుల వాడకంతో వ్యవసాయం చేసి మంచి పంట దిగుబడులు పొందేవారని, ప్రస్తుతం రసాయన ఎరువుల వాడకం వల్ల భూసారం తగ్గి పంట దిగుబడులు తగ్గాయన్నారు. రసాయన ఎరువుల వాడకం అధికం అవడం వల్ల భూమిలో ఉండే ఉపయోగకరమైన బాక్టీరియా, కొన్ని రకాల సూక్ష్మ జీవులు అంతరించి పోతున్నాయని దీని వల్ల భూమి గుల్లగా మారి రానున్న రోజుల్లో వ్యవసాయానికి పనికి రాకుండా పోతుందన్నారు. రసాయన ఎరువుల వాడిన కూరగాయలు తినడం వల్ల క్యాన్సర్ లాంటి అనేక ఆరోగ్య సమస్యలు తలేత్తుతున్నాయన్నారు. రైతులు సేంద్రియ ఎరువుల వాడకంతో కూరగాయలు పండించాలని సూచించారు.అన్ని రకాల పంటల్లో వేప నూనే ను ముందు జాగ్రత్త గా పిచికారి చేస్తే హానికరమైన క్రిమికీటకాలువృద్ధి చెందకుండా కొంత వరకు పంటలను కాపాడుకోవచ్చాన్నారు.ఈ కార్యక్రమంలో తు సంఘం మండల అధ్యక్షులు చిలుక పెంటయ్య,పిఏసిఎస్ చైర్మన్ తిప్పని శ్రీనివాస్,మాజీ సర్పంచ్ దుమ్మ అంజయ్య,ఏఎంసి డైరెక్టర్ మర్రి కృష్ణ ,వివిధ గ్రామాలకు చెందిన రైతులు పాల్గొన్నారు.

## రాజన్న భక్తులకు శీఘ్ర దర్శనం



**ప్రజాపక్షం/వేములవాడ :** దక్షిణ కాశిగా ప్రసిద్ధి గాంచిన వేములవాడ శ్రీరాజ రాజేశ్వర స్వామి వారి ఆలయంలో భక్తుల రద్దీ నెలకొంది. స్వామి వారికి ప్రీతిపాత్రమైన సోమవారం కావడంతో అధిక సంఖ్యలో భక్తులు వచ్చారు. వేకువ జాము నుండి ధర్మగు ండంలో పుణ్య స్నానాలు ఆచరించి, కోడె మొక్కులు చెల్లించి, పుట్టు వెంట్రుకలను సమర్పించి, కుంకుమార్చనలను జరిపించుకొని మొక్కులు చెల్లించుకున్నారు. పరివార దేవతలను సైతం దర్శించు కుని పూజలు నిర్వహించారు. అర్చకులు ప్రత్యేక పూజలు నిర్వ హించారు. భక్తులకు ధర్మదర్శనంలో ఎలాంటి లోటు పాట్లు ఇబ్బం దులు లేకుండా ఈవో కె.వినోద్ క్షేత్రస్థాయిలో పర్యవేక్షిస్తున్నారు. ఆలయ అధికారులకు, ఎస్పిఎఫ్ ఎస్సై మహేందర్ సిబ్బందికి ఈవో పలు సూచనలు చేశారు.

## జగిత్యాలలో లెక్క తేలిన స్థానిక సంస్థల స్థానాలు

### జెడ్‌టిసి 20,ఎంపిటిసిలు 216

**ప్రజాపక్షం/జగిత్యాలప్రతినిధి:** ప్రభుత్వం స్థానిక సంస్థలకు ఎన్నికలు నిర్వహించేందుకు సిద్ధమవుతోంది.మొదటగా ఎంపిటిసి, జెడ్పిటిసి ఎన్నికలు జరిపేందుకు అడుగులు వేస్తోంది.ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు జగిత్యాల జిల్లాలో జెడ్పిటిసి, ఎంపిటిసి స్థానాల ముసాయిదాను అధికారులు విడుదల చేశారు.జిల్లాలో20మండలాలకుగాను జెడ్పిటిసి స్థానాలు 20 గాను, అన్ని మండలాల్లో కలిపి 216 ఎంపిటిసి స్థానాలను ఏర్పాటు చేసినట్లు అధికారులు లెక్క తెల్చారు.

## టియుడబ్ల్యుజె జిల్లా అధ్యక్షుడిగా లాయక్ పాషా



**ప్రజాపక్షం/వేములవాడటౌన్ :** తెలంగాణ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్టుల సంఘం హెచ్143 రాజన్న సిరిసిల్ల జిల్లా అధ్యక్షునిగా లాయక్ పాషా ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు రాష్ట్ర అధ్యక్షులు అల్లం నారాయణ, ప్రధాన కార్యదర్శి ఆస్కానీ మారుతి సాగర్ లో ప్రకటించారు. ఆదివారం వేములవాడ పట్టణంలోని మహాదేవ్ కళ్యాణ మండపంలో జరిగిన మహాసభలో లాయక్ పాషాను జిల్లా జర్నలిస్టులు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. రెండున్నర దశాబ్దాలుగా వివిధ హోదాల్లో జర్నలిస్టుగా కొనసాగుతూ, జర్నలిస్టు సంఘాలలో జాతీయస్థాయిలో ప్రాతినిధ్యం వహించి జర్నలిస్టుల హక్కులు, సమస్యలు, సంక్షేమం , అభివృద్ధి పై కృషి చేసి జర్నలిస్టు సమాజం మన్ననాలను పొందిన లాయక్ పాషా జిల్లా అధ్యక్షుడిగా గెలుపొందడం పట్ల సహచర జర్నలిస్టులు శ్రేయోభిలాషులు వివిధ సంఘాల నాయకులు అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా రాజన్న సిరిసిల్ల జిల్లా అధ్యక్షులు లాయక్ పాషా మాట్లాడుతూ తనపై నమ్మకంతో జిల్లా అధ్యక్షుడిగా ఎన్నుకున్న జిల్లా జర్నలిస్టులకు, సహకరించిన రాష్ట్ర అధ్యక్షులు అల్లం నారాయణ, ప్రధాన కార్యదర్శి మారుతి సాగర్, యూనియన్ ముఖ్య నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు. జర్నలిస్టుల సంఘం బలోపేతం కోసం, సభ్యుల సంక్షేమం కోసం ఆహర్నిశలు కృషి చేస్తానని జర్నలిస్టు సమాజానికి ఆయన భరోసా కల్పించారు. మహాసభను విజయవంతం చేసిన ప్రతి ఒక్క జర్నలిస్టుకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు.

## గుమ్మి పుల్లయ్య వర్ధంతి



**ప్రజాపక్షం/వేములవాడ :** బడుగు బలహీన వర్గాల కో సం పోరా డిన స్వాతంత్ర స మర యోధుడు, భూమి కో సం, భుక్తి కోసం, కార్మి కుల విముక్తి కోసం, అహర్ని శలు కార్మిక కర్షకుల అభివృద్ధి కొరకై పోరాడిన కామ్రేడ్ భూమి పుల్లయ్య, కామ్రేడ్ చెన్నమనేని రాజేశ్వరరావు సమకాలికుడైన గుమ్మి పుల్లయ్య 4 వ వర్ధంతి సభ వేములవాడ పట్టణంలోని రెండవ బైపాస్ రోడ్ వద్ద గుమ్మి పుల్లయ్య స్థూపం వద్ద సోమవారం వేములవాడ నియోజకవర్గ సిపిఐ ఇన్‌చార్జి కడారి రాములు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడు తూ పేదల కోసం, రైతుల కోసం, బడుగు బలహీన వర్గాల కోసం, అగ్రవర్ణ పేదల కోసం ఎన్నో పోరాటాలు చేసారని, కామ్రేడ్ బద్దం ఎల్లారెడ్డి తో సైతం కలిసి పనిచేశారని, ఆయన వర్ధతిని జరుపుకోవడం గర్వకారణన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఐ పట్టణ కార్యదర్శి గాజుల పోశెట్టి, గుమ్మి పుల్లయ్య గారి కుమారులు మధు, మహేష్, సీపీఐ నాయకులు ఎల్ల దేవరాజు, కోరేపు క్రాంతి, విక్రమ్, గాజుల దుర్గయ్య, పెంట శ్రీను, కనకయ్య, మల్లేశం తదితర సీపీఐ నాయకులు పాల్గొన్నారు.

## మున్నూరు కాపు సంఘం నూతన కమిటీ ఎన్నిక



**ప్రజాపక్షం/గంగాధర :** గంగాధర మండలంలోని చెర్లపల్లి ఆర్ గ్రామంలో మున్నూరు కాపు సంఘం కార్యాలయంలో సంఘం గౌరవ అధ్యక్షుడు పుల్కం గంగన్న ఆద్వర్యంలో సోమవారం మున్నూరు కాపు సంఘం నూతన కమిటీ ఎన్నికలు నిర్వహించారు. అధ్యక్షుడిగా జవ్వాజి రమేష్, ఉపాధ్యక్షుడిగా పుల్కం నర్సయ్య, ప్రధాన కార్యదర్శిగా పూదరి గంగన్న, సహాయ కార్యదర్శిగా వేల్పుల రాములు, కోశాధికారిగా ఎట్టెపు నర్సయ్య, సంయుక్త కార్యదర్శిగా అమిరిశెట్టి మాదన్నలు ఎన్నికయ్యారు. ఎన్నికైన సభ్యులు మాట్లాడుతూ మున్నూరుకాపు సంఘం కోసం పనిచేస్తామన్నారు. సం ఘం అభివృద్ధి కోసం తోడ్పడతామని హామీ ఇచ్చారు. తమపై నమ్మకంతో ఎన్నుకున్నందుకు ప్రతి ఒక్కరికీ కృతజ్ఞతలు తెలియజేశారు. కార్యక్రమంలో సభ్యులు పాల్గొన్నారు.

## సమస్యల పరిష్కారం ప్రశ్నించే గొంతుకనవుతా

### బిజెపి టీచర్స్ ఎమ్మెల్సీ అభ్యర్థి మల్క కొంరయ్య



**ప్రజాపక్షం/కరీంనగర్ ప్రతినిధిః** ఉద్యోగ ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారం కోసం ప్రశ్నించే గొంతుకనవుతానని కరీంనగర్, ఆదిలాబాద్,నిజామాబాద్, మెదక్ టీచర్స్ ఎమ్మెల్సీ బిజెపి అభ్యర్థి మల్క కొంరయ్య అన్నారు. సోమవారం కరీంనగర్ పట్టణంలో భారీ ర్యాలీ నిర్వహించి నామినేషన్ దాఖలు చేశారు. ఎస్‌బిఎస్ ఫంక్షన్‌హాలులో జరిగిన ఆత్మీయ సమ్మేళనంలో పాల్గొని మాట్లాడారు. గత బిఆర్ఎస్, నేటి కాంగ్రెస్ ఉద్యోగ ఉపాధ్యాయ వ్యతిరేక ప్రభుత్వాలుగా మారాయన్నారు. ఉద్యోగ, ఉపాధ్యాయుల సమస్యలను పరిష్కరించడంలో రెండు ప్రభుత్వాలు ఘోరంగా విఫలమయ్యాయన్నారు. ఉద్యోగ, ఉపాధ్యాయులు కేవలం జీతాలు పొందుతున్నారే తప్ప ఏ సౌకర్యాలు పొందడం లేదన్నారు. ముఖ్యంగా ఉద్యోగ విరమణ చెందుతున్న ఉపాధ్యాయులకు పెన్షన్, గ్రాట్యుటీ, జిపిఎఫ్,సరెండర్ లీవ్ డబ్బులు, పిఆర్‌సి ఇచ్చే స్థితిలో రాష్ట్ర ప్రభుత్వం లేదన్నారు. బిఆర్ఎస్, కాంగ్రెస్ ఎమ్మెల్సీలు ఏ నాడు ఉద్యోగ, ఉపాధ్యాయ సమస్యల కోసం కొట్లాడింది లే దన్నారు. శాసన మండలిలో మాట్లాడింది లేదన్నారు. ఆ రెండు పార్టీలకు ఎమ్మెల్సీ ఎన్నికల్లో అవకాశం ఇచ్చినందున జరగబోయే ఎన్నికల్లో బిజెపి ఎమ్మెల్సీ అభ్యర్థిగా పోటీ చేస్తున్న తనకు అవకాశం కల్పించాలని కోరారు. ఈ సమావేశంలో మాజీ ఎమ్మెల్యేలు ఎన్వీఎస్ ప్రభాకర్, తపస్ రాష్ట్ర అధ్యక్షుడు అనంతరావు, ప్రధాన కార్యదర్శి సురేష్, నాయకులు పోలి సత్యనారాయణ, నరేంద్రరావు, కృష్ణవేణిలున్నారు.

## స్థానిక ఎన్నికలు కాంగ్రెస్‌కు కీలకమేనా!!

**ప్రజాపక్షం/ఎల్లారెడ్డిపేట :** అధికార పార్టీ కాంగ్రెస్‌కు స్థానిక ఎన్నికలు కీలకంగా మారనున్నయా అని మండల ప్రజలు గుసగులాడుకుంటున్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్‌పార్టీని పూర్తిగా బలోపేతం కోసం ప్రయత్నిస్తున్నారు.గత ఎడాది పాలనను దృష్టిలో ఉంచుకుని ప్రజల ఓటుబ్యాంకును నిలబెట్టుకోవాడానికి తీవ్రంగానే ప్రయత్నాలు కొనసాగుతున్నాయి.అభివృద్ధిని,తాము ఇచ్చిన హామిలు నెరవేర్చిన దానిని బట్టి స్థానికంగా ఎన్నికలలో ఫలితాలను చూస్తారని అంటున్నారు. కాని కొంతమందికి ఈ ఎన్నికలు ప్రతిష్టాత్మకంగా మారాయి. దీనిని బట్టి ఇరు పార్టీల నేతలు బారిగానే కసరత్తులు చేస్తున్నట్లు కనబడుతోంది.ఈ ఎన్నికలలో అభ్యర్థులను గెలిపించే భాద్యతలను ఎమ్మెల్యేలు, నియోజకవర్గ ఇంచార్జ్‌ల భుజనా వేస్తున్నట్టుగా విశ్వసనీయ సమాచారం.ఈ ఎన్నికలలో ఎనభైశాతం ఫలితాలు రావాలని అధిష్టానం సూచించింది.మరి స్థానిక ఎన్నికల హడావుడిపై గెలుపోటములు ఎలా ఉంటాయోనని స్థానికులు ఎదిరిచూస్తున్నారు.

## ఈద్గా కమిటీ అధ్యక్షుడిగా

### సయ్యద్ జమీల్ అహ్మద్ ఏకగ్రీవ ఎన్నిక



**ప్రజాపక్షం/జగిత్యాలటౌన్ :** జగిత్యాల ఈద్గా కమిటీ అధ్యక్షుడిగా సయ్యద్ జమీల్ అహ్మద్‌ను సెంట్రల్ ముస్లిం కమిటీ సభ్యులు మత్త పెద్దలు, స్థానికులు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. జయ్యద్ జమీల్ అహ్మద్ ఎన్నిక పట్ల పలువురు హర్షం వ్యక్తం చేశా రు. ఈ సందర్భంగా అధ్యక్షులు మాట్లాడు తూ తాను గతంలో చేసిన సేవలకు గుర్తించి మరోసారి ఎన్నుకున్న సందర్భంగా కమిటీ సభ్యులకు ధన్యవాదాలు తెలిపారు

## ముదిరాజ్‌లు అన్ని రంగాల్లో రాణించాలి




**ప్రజాపక్షం/చిగురుమామిడిః** ముదిరాజ్‌లు రాజకీయ, ఆర్థిక, సామాజిక సేవా రంగాలతో పాటు విద్యారంగాల్లో రాణించాలని ముదిరాజ్ మహాసభ మండల అధ్యక్షుడు పెసరి రాజేశం, జిల్లా సహకార సంఘం సొసైటీ డైరెక్టర్ జక్కుల బాబు పిలుపునిచ్చారు. కరీంనగర్ జిల్లా చిగురు మామిడి మండల కేంద్రంలోని పెద్దమ్మతల్లి ఆలయంలో సోమవారం కరీంనగర్ జిల్లా మత్స్య పారిశ్రామిక సహకార సంఘం 2025వ నూతన సంవత్సర క్యాలెండర్‌ను మండలంలోని అన్ని గ్రామాల సొసైటీ అధ్యక్షులతో కలిసి క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. ఈ సంధర్బంగా సంయుక్తంగా వారు మాట్లాడుతూ మత్స్యకారులకు రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకుని ఆర్థిక అభివృద్ధి సాధించాలన్నారు. ముదిరాజ్ కులబాంధవులు అన్ని రంగాల్లో మెరుగైన ప్రతిభ కనబరిచి గొప్పగా రాణించాలని పేర్కొన్నారు. ముదిరాజ్‌లు ఐక్యతగా ఉంటూ హక్కులను సాధించుకోవాలన్నారు. అనంతరం డైరెక్టర్‌గా ఎన్నికైన జక్కుల బాబును శాలువాతో సత్కరించారు. కార్యక్రమంలో మాజీ సర్పంచులు జక్కుల రవీందర్, సన్నీల్ల వెంకటేష్, మాజీ ఎంపిటిసి కాశబోయిన నరసయ్య, వివిధ గ్రామాల సంఘాల అధ్యక్షులు జెట్టి తిరుపతి, గందె చిరంజీవి, గందె సంతోష్, గూళ్ల బాలయ్య, గట్టు శ్రీనివాస్, ఎంద్ర నారాయణ, పొగాకుల రమేష్, బరిగెల సదానందం తదితరులున్నారు.

## అంజన్నకు రూ.30లక్షల విలువ చేసే బంగారు కిరీటం

**ప్రజాపక్షం/మల్యాల:** జగిత్యాల జిల్లా మల్యాల మ ండలం ముత్యంపేట గ్రామం కొండగట్టు ఆంజనేయ స్వామికి రాగి రేకు పై బంగారు తాపంతో చేసిన 325 గ్రాముల బంగారు కిరీటాన్ని హైదరాబాద్‌కు చెందిన ఏఎంఆర్ గ్రూప్ చైర్మన్ ఎంఏ మహేశ్వర్‌రెడ్డి సోమవారం ఆలయ అర్చ కులకు కిరీటాన్ని అందజేశారు. దీని విలువ సుమారు 30లక్షలు ఉంటుందని, అలాగే గర్భాలయ ముఖ ద్వారానికి వెండి తోరణాలు 48 కిలోల 500 గ్రాముల వెండి అందజేశారు. స్వామివారి మూల విరాట్‌కు కిరీటాన్ని తొడిగి, వెండి మకర తోరణాలు అమర్చారు.

## ఆపదలో ఆదుకోవడమే లక్ష్యం



**ప్రజాపక్షం/ముత్తారం:** పెద్దపల్లి జిల్లా ముత్తారం మండలంలోని అడవి శ్రీరాంపూర్ గ్రామానికి చెందిన టిఆర్ఎస్ పార్టీ కు మాజీ వార్డు సభ్యులు సోమిడి శ్రీనివాస్ గత సంవత్సరం అనారోగ్యం నిమిత్తం వైద్యం చేయించుకోగా గత ప్రభుత్వం సిఎంఆర్ఎఫ్‌కు దరఖాస్తు చేసుకున్నాడు. ఈ విషయం రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు దృష్టికి మాజీ జిల్లా గ్రంథాలయ సంస్థ డైరెక్టర్ ఇజ్జగిరి రాజు,బర్ల రాజు తీసుకు వెళ్లగా స్పందించి రూ.47,500 వేల విలువ గల సీఎంఆర్ఎఫ్ చెక్కును అందజేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా మాజీ గ్రంథాలయ సంస్థ డైరెక్టర్ ఇజ్జగిరి రాజు, కాంగ్రెస్ నాయకులు కల్వచర్ల మాజీ ఉపసర్పంచ్ కనకయ్య, పుల్లెల కొమరయ్య, సిద్ధం మురళి,ఇజ్జగిరి వెంకటేష్, ఆరెల్లి మహేందర్, మోత్కూర్ నవీన్, బంకు మల్లేష్,బర్ల శివ చేతుల మీదుగా అందజేశారు.

## కాంట్రాక్ట్ కార్మికులకు ఉపాధి కల్పించాలని

### పిఓకు వినతి



**ప్రజాపక్షం/రామగిరి:** రామగుండం ఆర్.జి త్రీఓసిపి 2 సి గ్రూప్ టెండర్ లోని కాంట్రాక్ట్ కార్మికులకు ఉపాధి కల్పించాలని సోమవారం పిఓ రమణ కు ఐఎఫ్టియు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆకుల వెంకన్న వినతిపత్రం అందజేశారు. సింగరేణి మ్యాన్ పవర్ టెండర్‌లో పెనాల్టీ ఉండటం మూలంగా కాంట్రాక్టర్స్ టెండర్స్ వేయకుండా ఉన్న సందర్భంగా ఓసిపి టు సి గ్రూప్ మ్యాన్ పవర్ టెండర్ కాలపరిమితి ముగిసి కొన్ని నెలలుగా కార్మికులు ఉపాధి లేక కార్మికుల యొక్క ఇబ్బందులు టెండర్ లో ఉన్న లోపాలను తెలియజేసి వీరికి మాస్టర్ బేస్ లో టెండర్ తీసుకొని కార్మికులకు తిరిగి ఉపాధి కల్పించాలని వినతి పత్రంలో కోరారు. ఈ విషయంపై స్పందించి కాంట్రాక్ట్ కార్మికులకు న్యాయం చేస్తానని హామీ ఇచ్చారు .ఈ కార్యక్రమంలో గని మేనేజర్ రామారావు, సేఫ్టీ అధికారి ఆఫీస్ వెల్ పర్ ఆఫీసర్ మురళితో పాటు కార్మికులు ఓదేలు, సంపత్ సది ,సదానందం, రాజయ్య, రవితేజ, సతీష్, శ్రావణ్, రవి, అనిల్ పాల్గొన్నారు.

## మంత్రికి కృతజ్ఞతలు తెలిపిన మండల కాంగ్రెస్ నాయకులు



**ప్రజాపక్షం/ముత్తారం :** పెద్దపల్లి జిల్లా ముత్తారం మండలం నుండి శాత్రాజ్ పల్లి గ్రామాన్ని తొలగించి జయశంకర్ భూపాలపల్లి జిల్లా మండలంలో కలపడం జరిగింది. శాత్రాజుపల్లి గ్రామ ప్రజలు మా గ్రామం ముత్తారం మండలంలోని ఉండాలి అని రాష్ట్ర ఐటీ పరిశ్రమ శాఖ మంత్రి దుద్దుల్ల శ్రీధర్ బాబు ని కలిసి విన్నవించుకోవడం జరిగింది.మంత్రి శ్రీధర్ బాబు వెంటనే స్పందించి ఉన్నతాధికారులకు శాత్రాజ్ పల్లి గ్రామాన్ని ముత్తారం మండలంలో ఉంచాలని అధికారులను ఆదేశించడం జరిగింది.అధికారులు శాత్రారాజ్ పల్లి గ్రామాన్ని యధావిధిగా ముత్తారం మండలంలో కొనసాగనుంది. సందర్భంగా మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు కి ముత్తారం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు దొడ్డ బాలాజీ,సింగల్ విండో చైర్మన్ అల్లాడి యాదగిరిరావు,మాజీ జడ్పిటిసి సభ్యులు నాగిని జగన్ మోహన్ రావు,జిల్లా కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ ఉపాధ్యక్షులు మద్దెల రాజయ్య, ముత్తారం మండల కిసాన్ సెల్ అధ్యక్షులు గాదం శ్రీనివాస్ తోపాటు కాంగ్రెస్ పార్టీ నాయకుల ఆధ్వర్యంలో శ్రీధర్ బాబు ని కలిసి కృతజ్ఞతలు తెలియజేయడం జరిగింది.

## గౌడ సంఘం అధ్యక్షులుగా శ్రీనివాస్ గౌడ్ ఎన్నిక



**ప్రజాపక్షం/ముత్తారం :** పెద్దపల్లి జిల్లా ముత్తారం మండలంలోని ఓడేడ్ గ్రామంలో ఆదివారం జయశంకర్ భూపాలపల్లి జిల్లా మండలం కలికోట రేణుక ఎల్లమ్మ తల్లి ఆలయం వద్ద గౌడ సంఘం నూతన కమిటీ ఎన్నిక ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. గౌడ సంఘం సొసైటీ అధ్యక్షులుగా దాసరి శ్రీనివాస్ గౌడ్, ఉపాధ్యక్షులుగా ఇల్లందుల తిరుపతి గౌడ్ తోపాటు 9మంది సొసైటీ సంఘం సభ్యులుగా ఎన్నుకోవడం జరిగింది.శాంతినగర్ లో జరిగిన ఈ కమిటీ నియామకం ఏకగ్రీవంగా జరిగింది. శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూగౌడ కులస్తులు ఎదుర్కొంటున్న సమస్యలు తనవంతుగా పరిష్కరించేందుకు కృషి చేస్తానని అలాగే అన్నిరంగాల్లో ముందుకు సాగాలని, గౌడ సంఘం అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తానని నూతనంగా ఎన్నికైన గౌడ సంఘం అధ్యక్షులు దాసరి చంద్రమౌళి గౌడ్ అన్నారు. అనంతరం నూతనంగా ఎన్నికైన గౌడ సంఘం అధ్యక్షులు దాసరి శ్రీనివాస్ గౌడ్, ఉపాధ్యక్షులు ఇల్లందుల తిరుపతి గౌడ్ ను తోటి గౌడ సంఘం నాయకులు, గౌడ కులస్తుల ఆధ్వర్యంలో శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో గ్రామంలోని గౌడ కులస్తులు పాల్గొన్నారు.

## ఫుల్‌స్టాక్ డెవలప్‌మెంట్ అంశంపై వర్క్‌షాప్



**ప్రజాపక్షం/పెద్దపల్లి రూరల్ :** మదర్ థెరిస్సాఇంజనీరింగ్ కళాశాలలో ఫిక్సిడీటీ వారి ఆధ్వర్యంలో ఫుల్ స్టాక్ డెవలప్మెంట్ అను పై అంశం వర్క్ షాప్ ను నిర్వహించారు. రిసోర్స్ పర్సన్ నితిన్ మాట్లాడుతూ కళాశాలలో ఫుల్ స్టాక్ డెవలప్మెంట్ ప్రోగ్రాంకి సంబంధించి అత్యాధునిక ప్రయోగశాలలు కల్పించబడ్డాయని సంతృప్తి ని వ్యక్తం చేశారు. కళాశాల చైర్మన్ ఎడవెల్లి నవీన్ కుమార్ మాట్లాడుతూ తమ కళాశాలలో మారుతున్న కాలానికి అనుగుణంగా అత్యధునిక ప్రయోగశాలలు మరియు మౌలిక సౌకర్యాలు కల్పించబడుతున్నాయని పేర్కొన్నారు. కళాశాల డైరెక్టర్ ఏ. నవత మాట్లాడుతూ ఫిక్సిటీ వారికి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ టి.శ్రీనివాస్ మాట్లాడుతూ తమ కళాశాలలో విద్యార్థుల యొక్క నైపుణ్యం పెంపొందించడంలో భాగంగా ఇటువంటి వర్క్ షాప్ లు నిర్వహించి అధిక సంఖ్యలో ఉద్యోగ నియామకాలలో ముందున్నామని పేర్కొన్నారు. ఇందులో భాగంగా కళాశాల అకౌంట్స్ ఆఫీసర్ పి.పవన్ కుమార్, ట్రైనింగ్ అండ్ ప్లేస్మెంట్ ఆఫీసర్ కె.వెంకటేశ్వర్లు, అధ్యాపకులు, విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## ఘనంగా ఎంపి జన్మదిన వేడుకలు



**ప్రజాపక్షం/పెద్దపల్లి టౌన్ :** పెద్దపల్లి పార్లమెంట్ సభ్యులు గడ్డం వంశీ కృష్ణ జన్మదిన వేడుకలను పెద్దపల్లి మజీద్ చౌరస్తాలో సోమవారం కాంగ్రెస్ నాయకులు ఘంగా నిర్వహించారు. స్థానిక ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు ఆదేశాల మేరకు ఎంపీ వంశీకృష్ణ జన్మదినాన్ని పురస్కరించుకొని పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు భూషణవేణి సురేష్ గౌడ్ ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి, స్వీట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సురేష్ గౌడ్ మాట్లాడుతూ పెద్దపల్లి పార్లమెంట్ పరిధిలోని అన్ని నియోజకవర్గాల అభివృద్ధి కొరకై అహర్నిశలు కృషి చేస్తూ, తాత వెంకటస్వామి ఆశయాలను ముందుకు తీసుకుపోతూ ఎంపీ ముందుకు వెళుతున్నారని అన్నారు. కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి విశాఖ ట్రస్ట్ ద్వారా పలు గ్రామాలలో తాగునీటికి బోర్లు, ప్రభుత్వ పాఠశాలలో పిల్లలకు బెంచీలు వితరణ చేస్తూ ముందుకు పోతున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్లు నూగిల్ల మల్లయ్య, బూతగడ్డ సంపత్, తూముల సుభాష్ రావు, పట్టణ ప్రధాన కార్యదర్శి దొడ్డుపల్లి జగదీష్, మైనార్టీ సెల్ రాష్ట్ర కార్యదర్శి సయ్యద్ మస్రత్, బీసీ సెల్ రాష్ట్ర కార్యదర్శి బొడ్డుపల్లి శ్రీనివాస్, కాంగ్రెస్ నాయకులు బండారి సునీల్ గౌడ్, సజ్జాద్, మసూద్, కాజా, నల్లగొండ కుమార్, బాలసాని సతీష్, దేవరకొండ రాజు, పలువురు కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## గౌతమ్ ఉన్నత పాఠశాల విద్యార్థుల ప్రభంజనం



**ప్రజాపక్షం/కోరుట్ల:** జగిత్యాల జిల్లా కోరుట్ల పట్టణంలోని గౌతమ్ ఉన్నత పాఠశాల విద్యార్థులు శ్రీ శ్రీనివాస రామానుజన్ ఫౌండేషన్ నిర్వహించిన టాలెంట్ టెస్ట్‌లో రాష్ట్రస్థాయి మ్యాథ్స్ అండ్ సైన్స్ ఒలంపియాడ్ రాష్ట్ర స్థాయి ర్యాంకులు సాధించారు. సైన్స్ విభాగం లోషేక్ ఫైజాన్ స్టేట్ 4వ ర్యాంక్(4వ తరగతి),మహ్మమద్ ముదాసిర్ స్టేట్ 6వ ర్యాంకు (5వ తరగతి), జిల్లా స్థాయిలో సైన్స్ విభాగంలో జిల్లా ఫస్ట్ , 2వ ర్యాంకులు జుహనాజ్ (7వతరగతి), ఆరీబాహనూన్(7వ రతగతి),అల్లెవెన్నెల(6వతరగతి), యం ఆరాధ్య( 4వ తరగతి) ర్యాంకులు సాధించారు. వారిని పాఠశాల కరస్పాండెంట్ యం. ఎ గఫార్, ప్రెసిడెంట్ యం ఎ కిజర్, జాయింట్ సెక్రటరి యం ఎ.అప్రెజ్ , పాఠశాల ప్రిన్సిపాల్స్ మారాసి గోపి, క్రిస్టినా, ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు పాల్గొన్నారు

## ఆత్మహత్యలకు పాల్పడవద్దు

### సిఐ రాం నర్సింహరెడ్డి



**ప్రజాపక్షం/వెల్గటూర్ :** జగిత్యాల జిల్లా వెల్గటూర్ మండలంలోని కొండాపూర్ గ్రామానికి చెందిన సందెవేని గంగా జమున శ్రీనివాస్ కుమార్తె సందెవేని శ్రీవాణి(23) నైలాన్ తాడుతో ఉరి వేసుకొని ఆత్మహత్య చేసుకున్నట్లు మృతురాలి తల్లి గంగాజమున ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు వెల్గటూర్ ఎస్ఐ రాపెల్లి ఉమాసాగర్ తెలిపారు. గంగాజుమన శ్రీనివాస్ దంపతులకు ముగ్గురు కుమార్తెల్లో ఇద్దరు కుమార్తెలకు వివాహం కాగా, మూడవ సంతానమైన శ్రీవాణి మృతురాలు, చదివిన చదువుకు ఎలాంటి ఉద్యోగం రావడం లేదని తన ఇద్దరు అక్కల పెండ్లీలకు తల్లిదండ్రులు కష్టపడ్డారని , తాను కూడా తల్లిదండ్రులకు భారం కావద్దనే ఉద్దేశ్యంతో మనస్థాపం చెంది జీవితంపై విరక్తి తో ఆత్మహత్యకు పాల్పడినట్లు ఎస్ఐ తెలిపారు . సభ్య సమాజంలో ఎక్కువ శాతం మంది అనునిత్యం అనేక అష్టకష్టాలతో వారి వారి జీవితంలో ఎదురయ్యే ఎత్తుపల్లాలను ఎదుర్కోని ఆత్మస్థైర్యంతో జీవితంలో ముందుకు సాగాలని, చిన్న చిన్న సమస్యలకు కలత చెంది నిరుత్సాహంతో ఆత్మస్థైర్యం కోల్పోయి పిన్న వయస్సులో యువత ఆత్మహత్యలకు పాల్పడవద్దని ధర్మపురి సీఐ ఎలపాటి రాం నర్సింహరెడ్డి తెలిపారు.

## లక్ష్మినరసింహస్వామిని దర్శించుకున్న ఎంఎల్ఏ



**ప్రజాపక్షం/బీర్‌పూర్ :** జగిత్యాల జిల్లా బీర్‌పూర్ మండలంలోని ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన శ్రీ లక్ష్మి నరసింహస్వామి ఆలయంలో బ్రహ్మోత్సవాలలో భాగంగా సోమ వారం జగిత్యాల ఎంఎల్ఏ డా.సంజయ్‌కుమార్ స్వామి వారిని దర్శించి ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం తీర్థప్రసాదాలను ఎంఎల్ఏ స్వీకరించారు. ఈ సందర్భంగా ఎంఎల్ఏ మాట్లాడుతూ బ్రహ్మోత్సవాలలో ఎటువంటి ఆటంకాలు లేకుండా జాతర కార్యక్రమాలు జరుగాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సింగిల్ విండో అధ్యక్షులు రామచంద్రరావు, నాయకులు నారపాక రమేష్, ఎనగంటి సామ్రాట్, ఏనుగు మట్ల హరీష్, అప్పల జలంధర్, టిప్పర్ గంగరాజం, ప్రజాప్రతినిధులు, వివిధ గ్రామాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## నూతన వధూవరులకు ఆశీర్వాదం

**ప్రజాపక్షం/మంథని:** మంథని మండలం ఆరెంద గ్రామంలో జరిగిన వివాహ రిసెప్షన్ వేడుకల్లో పాల్గొన్న సమతా సైనిక్‌రాష్ట్ర నాయకులు, సమతా ఫౌండేషన్ చైర్మన్ మార్షల్ దుర్గం నగేష్ నూతన వధూవరులను ఆశీర్వదించారు. తెలంగాణ మలిదశ ఉద్యమకారుడు బారత్ బచావో వ్యవస్థాపకులు జనగామ జిల్లాకు చెందిన గాదే ఇన్నయ్య పుష్పలత దంపతుల కుమార్తె శ్వేతారెడ్డికి మంథని మండలం ఆరెంద గ్రామానికి చెందిన పర్తిరెడ్డి భారతి కీ,శే రాజిరెడ్డి దంపతుల కుమారుడు సురేష్‌రెడ్డితో వివాహం జరుగగా ఆదివారం రాత్రి రిసెప్షన్ వేడుకలు నిర్వహి ంచారు. ఈ వేడుకల్లో దుర్గం నగేష్ కుటుంబసభ్యులతో కలిసి నూతన వధూవరు లను ఆశీర్వదించారు. ఈ వేడుకల్లో సీనియర్ నాయకులు పేగ భూమయ్య, దుర్గం విశ్వనాథ్, కుమ్మరి యువరాజ్, చందనగిరి శివ ప్రసాద్, కోట మహేష్, జనగాం రామస్వామి, ఆరెంద నేతకాని సంఘం గ్రామ కమిటి సభ్యులతో పాటు తదితరులు పాల్గొన్నారు.

# పేదలకు బియ్యం, నిత్యావసర వస్తువులు పంపిణీ

## సర్పంచ్ పల్లె ప్రతిమ పివి రావు



**ప్రజాపక్షం/ రామగిరి** : రామగిరి మండలం రత్నాపూర్ మాజీ సర్పంచ్ పల్లె ప్రతిమ పీవీ రావు 25 వ వివాహ వార్షికోత్సవ వేడుకలు, సీనియర్ జర్నలిస్టు పీవీ రావు జన్మదిన వేడుకలు సోమవారం ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా సెంటినరీ కాలనీ, రాం నగర్, రత్నాపూర్‌లో 30 మంది నిరుపేదలకు బి య్యం, నిత్యవసర వస్తువులు పంపిణీ చేశారు, ఉపాధి కార్మికులకు, విద్యార్థులకు అరటి పండ్లు పంపిణీ చేశారు. పలువురు కేక్‌లు కట్ చేసి పంపిణీ చేశారు. అనంతరం మాజీ సర్పంచ్ పల్లె ప్రతిమ పీవీరావును స్థానికులు శాలువాలతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ ధర్మల రాజ సంపత్, బి.ఆర్.ఎస్ అధ్యక్షుడు భాద్రపు ప్రశాంత్ రావు, బత్తిని ప్రశాంత్(రాం నగర్), మాజీ వార్డ్ సభ్యులు బొంగురాల రవి, సందవేన కుమార్, జక్కుల ఆశాలు, తదితరులు పాల్గొన్నారు. సెంటినరీ కాలనీ రాణి రుద్రమ దేవి స్టేడియం లో వాలివాల్ క్రీడాకారులు జర్నలిస్టు పీవీ రావు జన్మ దిన వేడుకల సందర్భంగా క్రీడాకారులు ఘనంగా సన్మానించారు. శాలువా తో సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఈ కార్యక్రమంలో డా.బొద్దుల జగన్, సూదుల ఐలయ్య, అవునూరి శ్యామ్, పోరాండ్ల శ్రీకాంత్, బుద్దుల తిరుపతి, రవి, రోడ్డా శ్రీనివాస్, తన్నీరు ప్రదీప్, ఆర్మీ సాయి, పోకిరి సత్యం,తదితరులు పాల్గొన్నారు.

# బిసి భవన నిర్మాణానికి నిధులు మంజూరు చేయాలి

## - రాష్ట్ర మంత్రికి బిసి సెల్ నాయకుల వినతి

**ప్రజాపక్షం/మంథని:** మంథని మున్సిపాలిటీ పరిధిలో బీసీ కమ్యూనిటీ హాల్ నిర్మాణం కోసం నిధులు మంజూరీ చేయాలని కాంగ్రెస్ పార్టీ బీసీ సెల్ జిల్లా ప్రధాన కార్యదర్శి గోటీకారి కిషన్‌జీ రాష్ట్ర ఐటీ పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్‌బాబుకు విన్నవించారు. సోమవారం మంథనిలోని మంత్రి నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసి వినతి పత్రం అందజేశారు. మున్సిపల్ పరిధిలో కమ్యునిటీ హాల్ నిర్మాణం కోసం ఐదు గుంటల స్థలం ఇచ్చేందుకు మున్సిపల్ పాలకవర్గం తీర్మాణం చేశారని,అంతకు ముందే కమ్యూనిటీ హాల్ నిర్మాణం కోసం ఐదు లక్షలు కేటాయించడం జరిగిందని, ఆ నిధులను మంజూరీ చేయాలని వినతిపత్రంలో కోరారు. మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఐలి ప్రసాద్, నాయకులు కుడుదుల వెంకన్న, తదితరులు ఉన్నారు.

# మార్షల్ ఆర్ట్స్ పోటీల్లో ఐపీఎస్ పాఠశాల విద్యార్థుల ప్రతిభ




**ప్రజాపక్షం/సుల్తానాబాద్ :** సుల్తానాబాద్ పట్టణ కేంద్రంలోని ఇండియన్ పబ్లిక్ పాఠశాల విద్యార్థులు అంతర్జాతీయ మార్షల్ ఆర్ట్స్ పోటీల్లో మంచి ప్రతిభ కనబరిచి బంగారు పతకాలు సాధించారు.ఈ నెల 9వ తేదీ ఆదివారం హైదరాబాదులో జరిగిన 4వ అంతర్జాతీయ మార్షల్ ఆర్ట్స్ చాంపియన్ షిప్ పోటీల్లో జి రిషి వర్ధన్,జి హర్ష వర్ధన్ కట, స్వారీ విభాగంలో బంగారు, రజత పతకాలు సాధించారు.ఐపీఎస్ పాఠశాల చైర్మన్ మాటేటి సంజీవ్ కుమార్ ప్రిన్సిపల్ కృష్ణప్రియ విద్యార్థులను అభినందించారు. వారు మాట్లాడుతూ మార్షల్ ఆర్ట్స్ వలన మంచి క్రమశిక్షణ ఏర్పడుతుందని తమ స్వీయ రక్షణకు,ఆత్మ రక్షణకు మార్షల్ ఆర్ట్స్ ఎంతగానో దోహద పడుతుందని అన్నారు.

# జాతీయ కార్యవర్గ సభ్యుడికి సన్మానం

**ప్రజాపక్షం/మంథని:** అఖిలభారత కొలి సమాజ్ జాతీ య కార్యవర్గ సభ్యులుగా నియమితులై మొదటి సారి మంథనికి వచ్చిన బారతీయ జనతా పార్టీ మాజీ జిల్లా అధ్యక్షుడు రావుల రాజేందర్‌ను స్థానిక ముదిరాజ్, బీజేపీ నాయకులు ఘనంగా సన్మానించారు. సోమవారం మంథనిలో జరిగిన కార్యక్రమానికి వచ్చిన ఆయనను శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా మాజీ అధ్యక్షుడు చంద్రుపట్ల సునీల్‌రెడ్డి, జిల్లా అధ్యక్షుడు కర్రె సంజీవరెడ్డి, రాష్ట్ర నాయకులు చల్లా నారా యణరెడ్డి, ముదిరాజ్ నాయకులు పోతరవేని క్రాంతి కుమార్, విరబోయిన రాజేందర్, సబ్బని సంతోష్, పెయ్యల కుమార్, బర్ల సదానందం, తాళ్ల రాజయ్యతో పాటు తదితరులు పాల్గొన్నారు.

# క్రీడలతో గ్రామాల మధ్య స్నేహ సంబంధాలు

## బోథ్ శాసనసభ్యులు అనిల్ జాదవ్



**ప్రజాపక్షం/తలమడుగు** : క్రీడ లతో శారీరక దారుఢ్యంతో పాటు గ్రామాల మధ్య స్నేహ సంబంధాలు పెరుగుతాయని బోథ్ శాసనసభ్యులు అనిల్ జాదవ్ అన్నారు. సోమవారం మండలంలోని నందిగామ గ్రామంలో నంది యూత్ ఆధ్వర్యంలో నిర్వహించిన వాలీబాల్ పోటీలను బోథ్ ఎమ్మెల్యే ప్రారంభించారు. ముందుగా ఇరు జట్టులను పరిచయం చేసుకుని టాస్ వేసి పోటీలను ప్రారంభించారు.అనంతరం యువకులతోకలిసి కాసేపు వాలీబాల్ ఆడి అందరిని ఆకర్షించుకున్నారు. యువకులతో వాలీబాల్ ఆడిన ఎమ్మెల్యే ను చూ సి గ్రామస్తులు, జాతరకు విచ్చేసిన భక్తులు హర్షం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ మండల కన్వీనర్ తోట వెంకటేష్, బోథ్ నియోజక వర్గ అధికార ప్రతినిధి మొట్టే కిరణ్ కుమార్, ముడుపు కేదారేశ్వర్ రెడ్డి, ఝరి ప్రాథమిక సహకార సంఘం చైర్మన్ వెల్మ శ్రీనివాస్ రెడ్డి పోచన్న శశి కుమార్,రామ్ కిషన్,సర్పంలు ఆయా మండలాల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# లక్ష్యం లేని ప్రయాణం..గమ్యాన్ని చేరుకోవడం కష్టం

## వ్యక్తిత్వ వికాస నిపుణులు నవనీత వజ్జా



**ప్రజాపక్షం/నిజామాబాద్ ప్రతినిధి :** జీవితంలో లక్ష్యం లేని ప్రయాణం చేస్తే గమ్యాన్ని చేరుకోవడం కష్టమని మానసిక వ్యక్తిత్వ వికాస నిపుణులు నవనీత వజ్జా అన్నారు. సోమవారం సిరికొండ మండల కేంద్రంలో తెలంగాణ ఆదర్శ పాఠశాల, కళాశాలలో ప్రముఖ వ్యక్తిత్వ వికాస నిపుణులు వజ్జా నవనీతచే విద్యార్థులందరికి వ్యక్తిత్వ వికాస తరగతులు నిర్వహించడం జరిగింది. అనంతరం ఆమె మాట్లాడుతూ రాబోయే పరీక్షలను ఎలా ఎదుర్కోవడం సులువు అని, అందుకు సరైన ప్రణాళిక ఉండాలన్నారు. లక్ష్యసాధనతో ముందుకెళితే విజయం తథ్యమన్నారు. జీవితంలో లక్ష్యం లేని ప్రయాణం చేస్తే అనుకున్న గమ్యాన్ని చేరుకోలేమని, ప్రతిఒక్కరూ ఒక లక్ష్యంతో ముందుకెళ్లి తమ తల్లిదండ్రుల కలలను నెరవేర్చాలని ఆమె సూచించారు. ఇంటర్మీడియట్ విద్యార్థినిలతో ప్రత్యేకంగా మహిళా సాధికారతపై చర్చించి వారికున్న సందేహాలను నివృత్తి చేశారు. జీవితంలో లక్ష్యసాధన, మొదలైన అంశాలపై నవనీత ప్రసంగం విద్యార్థులను, తల్లిదండ్రులను ఆకట్టుకుంది. పాఠశాల, కళాశాల ప్రిన్సిపాల్ గడ్డం రాజేష్‌రెడ్డి మాట్లాడుతూ విద్యార్థులు చదువు పట్ల మక్కువ పెంచటం పరీక్షల భయాన్ని పోగొట్టడం కోసం ఆత్మ న్యూనత భావాన్ని తొలగించి మనోధైర్యాన్ని పెంపొందించడం కోసం వ్యక్తిత్వ వికాస తరగతులు ఏర్పాటు చేశామని తెలిపారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ ఉపాధ్యాయ బృందం తల్లిదండ్రులు విద్యార్థులు పాల్గొన్నారు.

# తహసీల్దార్‌ను మర్యాదపూర్వకంగా కలిసిన మాజీ సర్పంచ్



**ప్రజాపక్షం/సుల్తానాబాద్ :** సుల్తానాబాద్ మండల తహసీల్దారుగా నూతనంగా బాధ్యతలు స్వీకరించిన రామచంద్రరావు ను సుల్తానాబాద్ మండలంలోని గొల్ల పల్లి మాజీ సర్పంచ్ మండల సర్పంచ్ల ఫోరం మాజీ ప్రధాన కార్యదర్శి బండారి రమేష్ మర్యాదపూ ర్వకంగా కలిశారు. ఈ కార్యక్రమంలో దర్శనాల రాజు, వార్డు మెంబెర్స్ బొంకురి సంపత్ లతోపాటు తదితరులు పాల్గొన్నారు.

# రామాలయ వార్షికోత్సవం



**ప్రజాపక్షం / బాన్సువాడ :** బీర్కూర్ మండల కేంద్రంలో రామాలయ మూడవ వార్షిక ఉత్సవాల్లో భాగంగా సోమవారం రాష్ట్ర ఉపాధ్యక్షులు యెండల లక్ష్మి నారాయణ ఆలయాన్ని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్బంగా ఆలయ కమిటి సభ్యులు యెండల లక్ష్మి నారాయణను శాలువాతో ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో ఎమ్మెల్సీ పట్టభద్రుల నియోజకవర్గ కన్వీనర్ శ్రీనివాస్ రెడ్డి, నసురుల్లాబాద్ మండల అధ్యక్షులు సున్నంసాయిలు, ప్రణయ్, బసవరాజ్, ఆలయ కమిటి సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# జాతీయస్థాయి రగ్బీ పోటీలకు ఆశ్రమ పాఠశాల విద్యార్థి ఎంపిక



**ప్రజాపక్షం/నిజామాబాద్ ప్రతినిధి :** జాతీయస్థాయి రగ్బీ పోటీలకు ఎస్టీ ఆశ్రమ పాఠశాల విద్యార్థి ఎంపికైనట్లు ప్రధానోపాధ్యాయులు భోజరాం తెలిపారు. ఈ నెల 2,3,4 తేదీలలో మంచిర్యాలలో నిర్వహించిన రాష్ట్రస్థాయి రగ్బీ క్రీడలలో ఉత్తమ ప్రతిభ కనబర్చిన ఆశ్రమ పాఠశాలకు చెందిన 9వ తరగతి విద్యార్థి చిన్నా ఎంపిక కావటం జరిగిందని, ఈ నెలలో మధ్యప్రదేశ్‌లో జరిగే జాతీయ స్థాయి రగ్బీ పోటీలలో పాల్గొంటారని తెలిపారు. విద్యార్థిని పాఠశాల ప్రధానోపాధ్యాయులు భోజరాం, పీడీ ప్రశాంత్ ఉపాధ్యాయులు శాలువతో సన్మానించారు.

# పెద్దపల్లి ఎంపి వంశీకృష్ణ పుట్టినరోజు వేడుకలు



**ప్రజాపక్షం/గోదావరిఖని:** గోదావరిఖనిలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో పెద్దపల్లి ఎంపీ గడ్డం వంశీకృష్ణ పుట్టినరోజు వేడుకలను కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో సోమవారం నిర్వహించారు. కాంగ్రెస్ పార్టీ పెద్దపల్లి జిల్లా అధ్యక్షుడు, రామగుండం ఎమ్మెల్యే మక్కన్‌సింగ్ రాజ్‌ఠాకూర్ కేక్ కోసి మిఠాయిలు పంచారు. ఎంపీ వంశీకృష్ణకు ఎమ్మెల్యే పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు. కాంగ్రెస్ నాయకులు టి.శ్రీనివాస్, మల్లిఖార్జున్, దీటి బాలరాజు తదితరులు పాల్గొన్నారు.

# నేడు జీవన ఎరువుల ప్రాముఖ్యతపై అవగాహన

ప్రజాపక్షం/గోదావరిఖని : సేంద్రీయ జీవన ఎరువుల ప్రాముఖ్యత గురించి మంగళవారం హైదరాబాద్ నుంచి శాస్త్రవేత్తలు దృశ్య శ్రవణ మాధ్యమం ద్వారా రైతులకు అవగాహన కల్పించనున్నట్లు పెద్దపల్లి జిల్లా పాలకుర్తి మండల వ్యవసాయాధికారి బండి ప్రమోద్‌కుమార్ తెలిపారు. ఉదయం 930 గంటలకు పాలకుర్తి రైతువేదిక వద్దకు రైతులు హాజరై అవగాహన కార్యక్రమంలో పాల్గొనాలని కోరారు. రసాయన ఎరువుల వాడకం వల్ల కలిగే నష్టాల గురించి వివరించడంతోపాటు జీవన ఎరువుల వాడకం వల్ల కలిగే లాభాల గురించి ఈ కార్యక్రమంలో శాస్త్రవేత్తలు వివరిస్తారని, రైతులు తప్పకుండా కార్యక్రమంలో పాల్గొనాలని ఆయన కోరారు.



# నేటి నుండి శ్రీ బాలాజీ వెంకటేశ్వర స్వామి జాతర





ప్రజాపక్షం/ రెబ్బెన : రెబ్బెన మండలంలోని గంగాపూర్ శివారులో శ్రీ బాలాజీ వెంకటేశ్వర స్వామి ఆలయంలో 11 నుండి 13 వరకు మూడు రోజుల పాటు జరిగే జాతరకు ఏర్పాట్లు పూర్తయ్యాయి. ప్రతీ సంవత్సరం మాఘశుద్ధ పౌర్ణమిని పురస్కరించుకొని మూడు రోజుల పాటు జాతర నిర్వహిస్తారు. ఈ జాతరలో మొదటి రోజు స్వామివారి కళ్యాణం, రెండవ రోజు యాత్రికులు అతి పవిత్ర దినంగా భావిస్తారు. ఆ రోజు తిరుమల తిరుపతి లోని వెంకటేశ్వర స్వామి గంగాపూర్ ఆలయంలో కొలువుదీరి భక్తుల పూజలు అందుకుంటారని అక్కడి ప్రజల నమ్మకం, మాఘ శుద్ధ పౌర్ణమి రోజు తిరుమల తిరుపతి దేవస్థానం వద్ద నాలుగు గడియలపాటు తలుపులు మూస్తేస్తారని ఆ సమయంలో స్వామివారు గంగాపూర్ ఆలయంలో కొలువుదీరి కోరికలు తీరుస్తారని యాత్రికుల నమ్మకం, దీనికి సంబంధించిన చరిత్ర సైతం తిరుపతి దేవస్థానంలో ఉన్నట్లు పలువులు అభిప్రాయపడుతుంటారు. జాతర సందర్భంగా భక్తుల సౌకర్యార్థం ఆసిఫాబాద్, మంచిర్యాల, గోదావరిఖని డిపోల నుండి ఆర్టీసీ బస్సులను నడిపేందుకు అధికారులు ఏర్పాట్లు చేస్తున్నారు. ప్రైవేటు వాహనాలు లెక్కకు మంచి వస్తాయి. ఈ జాతరకు జిల్లా నలుమూలల నుండే మాత్రమే కాకుండా మహారాష్ట్ర నుండి కూడా భక్తులు అధిక సంఖ్యలో వస్తారు.ఈ సందర్భంగా ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా పోలీసులు భారీ బందోబస్తు ఏర్పాటు చేస్తున్నారు.

## మాదారం అడవీ ప్రాంతంలోకి పెద్దపులి



ప్రజాపక్షం/ తాండూర్ : బెల్లంపల్లి అటవీ రేంజ్ పరిధిలో గల బుగ్గ దేవస్థానం, కన్నాల ప్రాంత పరిసరాల్లో సంచరించిన పెద్దపులి తాండూర్ మండలంలోని మాదారం అటవీ ప్రాంతంలోకి ప్రవేశించినట్లు అటవీ శాఖ అధికారులు తెలిపారు. గత పన్నెండు రోజుల పాటు బెల్లంపల్లి రేంజ్ పరిధిలోనే ఉన్న పెద్దపులి మాదారంలోకి అటవీ ప్రాంతంలోకి ఆదివారం రాత్రి ప్రవేశించగా గొంతెమ్మ గుట్ట ప్రాంతంలో సోమవారం పులి పాద ముద్రలను గుర్తించడం జరిగిందని అనంతరం పెద్దపులి రెబ్బెన మండలం పులి కుంట అటవీ శివారు వైపు వెళ్లినట్లు డిప్యూటీ రేంజ్ అధికారి తిరుపతి అన్నారు.

## పూర్వ విద్యార్థుల అపూర్వ కలయిక



ప్రజాపక్షం/ బెల్లంపల్లి : పట్టణంలోని సియస్ఐ తెలుగు మీడియం 1990 91, పదో తరగతి బ్యాచ్ పూర్వ విద్యార్థులు 35 సంవత్సరాల అనంతరం అపూర్వ కలయిక కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు పూర్వ విద్యార్థులు మాట్లాడుతూ నిత్యం సోషల్ మీడియాలో అందరి కష్టసుఖాలను తెలుసుకుంటూ ఆర్థిక సహాయాలు చేస్తు అందరం ఒక కుటుంబ సభ్యులుగా ఉంటు ఇక ముందు కూడా ఇలాగే కొనసాగుతామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పూర్వ ఉపాధ్యాయులు సుభాకర్, ప్రసాద్, రజిని, రెచల్, శకుంతల, భాస్కర్, సత్యనారాయణ, రవీందర్, ఇమాన్యుయల్, పూర్వ విద్యార్థులు రేణికుంట్ల ప్రవీణ్, నిట్టూరి నరేందర్, విష్ణు, చంద్రమొగిలి, వెంకటేష్, విఠల్, శంకర్ బాబు, బానేష్, మురళి, ఇప్ప తిరుపతి, తదితరులు పాల్గొన్నారు.

## పిఎం జాతీయ అప్రెంటిస్ మేళా

ప్రజాపక్షం/ జన్నారం : జన్నారం మండల కేంద్రంలో గల ప్రభుత్వ ఐటిఐ కళాశాలలో పిఎం జాతీయ అప్రెంటిషన్ మేళను ప్రిన్సిపాల్ రాములు ప్రారంభించారు. ఆయన మాట్లా డుతూ నిరుద్యోగుల కోసమే ఈ అప్రెంటిస్ మేళను కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిందని ఐటిఐ కళాశాలలో చదివిన విద్యార్థులకు ఇదో మంచి అవకాశం అని అన్నారు. ఈ కార్యక్రమంలో హైదరాబాద్‌లోని పలు కంపెనీలకు చెందిన ప్రతినిధులు పాల్గొని దరఖాస్తులు స్వీకరించారు.

## దర్గా భూములకు ఈనెల 14న వేలం పాట

ప్రజాపక్షం/సిర్పూర్(టి): సిర్పూర్ (టి) మండల కేంద్రంలోని హజ్రత్ సయ్యద్ తాలిబా అలీషా బాబా దర్గాకు చెందిన భూముల (10 ఎకరాల చేను)కు సిర్పూర్ (టి) మండలం డోర్ప్లి గ్రామలంలోని 2 ఎకరాల పొలంకు ఈనెల 14 శుక్రవారం మధ్యాహ్నం 3 గంటలుక సిర్పూర్ (టి)లోని సయ్యద్ తాలిబ్ అలీ షా బాబా దర్గా వద్ద రెండు సంవత్సరాల వరకు వేలం పాట వేయనునట్లు దర్గా అభివృద్ధి కమిటి అధ్యక్షులు షేక్ సాలె బిన్ సయిద్ తెలిపారు.

## బ్రదర్ షఫీ మోటివేషన్ బహిరంగ సభ

ప్రజాపక్షం/జైనూర్: బ్రదర్ షఫీ మోటివేషనల్ బహిరంగ సభను విజయవంతం చేయాలని జైనూర్ మార్కెట్ కమిటి చైర్మన్ కుద్మేత విశ్వనాథ్ అన్నారు. సోమవారం మండల కేంద్రంలోని వ్యవసాయ మార్కెట్ కార్యాలయంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు షేక్ అబ్బుల్ ముఖీద్ అహేమద్‌తో కలిసి పోస్టర్లు విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వేద్మ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఆదిలాబాద్ జిల్లా ఉట్నూర్ మండల కేంద్రంలోని హెచ్‌కెజివన్ ఫంక్షన్ హాల్‌లో మంగళవారం సాయంత్రం ఏర్పాటు చేసిన ప్రేరణాత్మక సందస్సులో ప్రముఖ మోటివేషనల్ స్పీకర్ బ్రదర్ షఫీ హాజరై వ్యక్తిత్వ నిర్మాణం విజయానికి సోపానం అంశంపై ప్రేరణాత్మక ప్రసంగం చేస్తారు. ఈ మోటివేషన్ కార్యక్రమంలో విద్యార్థిని, విద్యార్థులకు నిరుద్యోగులకు ఎంతో ప్రయోజనకరంగా ఉంటుంది. ఈ కార్యక్రమంలో మండల సీనియర్ నాయకులు మెస్రం అంబాజి, సన్‌రైస్ ఫౌండేషన్ వ్యవస్థాపకులు షేక్ జమీల్, యువజన నాయకులు కనక గంగారాం, జన్నవార్ పవన్ కుమార్, మండడి లింగు, సయ్యద్ వసీం, దండుగుల మహేష్, సుద్దాల ఆనంద్, కుమ్ర భుజంగ్ రావు పాల్గొన్నారు.

## జాతరకు ప్రత్యేక బస్సులు



ప్రజాపక్షం/ ఆసిఫాబాద్ : గంగాపూర్ జాతర సందర్భంగా ప్రత్యేక బస్సులు నడుపుతున్నట్లు డిపో మేనేజర్ విశ్వనాథ్ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. భక్తుల రద్దీని దృష్టిలో ఉంచుకొని గంగాపూర్ జతరకు ఆసి ఫాబాద్ నుండి 6 బస్సులు, కాగజ్‌నగర్ నుండి 6 బస్సులు, బెల్లంపల్లి నుండి 6 ప్రత్యేక బస్సులు నడుపుతున్నట్లు తెలిపారు. అదే విధంగా జాతర వరకు బస్సు చార్జీలను పెద్దలకు రూ. 70, పిల్లలకు 40 రూపాయలు వసూలు చేస్తున్నట్లు తెలిపారు. జాతరకు వెళ్లే ప్రతీ మహిళలకు మహాలక్ష్మి స్కీం వర్తిస్తుందని స్పష్టం చేశారు. ఈ అవకాశాన్ని భక్తులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

# చెన్నూరులో జీరో దందా

నిర్ణీత ధరలకు విరుద్ధంగా బంగారు ఆభరణాల అమ్మకాలు

తెల్లకాగితాల్లో బిల్లులు ఇస్తూ జిఎస్‌టికి భారీగా గండి

ప్రజాపక్షం/ చెన్నూరు : బంగారు ఆభరణాల నిర్ణీత ధరలకు విరుద్ధంగా అమ్మకాలు సాగిస్తూ అమాయక ప్రజలను నిలువునా దోచేస్తున్న వ్యవహారం చెన్నూరు పట్టణ కేంద్రంలో ఆలస్యంగా వెలుగులోకి రాగా, స్థానికంగా తీవ్ర విమర్శలకు తావిస్తోంది. సామాన్యులు కొనుగోలు చేసిన బంగారు ఆభరణాలకు చీటిలపై మా త్రమే బిల్లు ఇస్తూ, పట్టణానికి చెందిన పలువురు స్వర్ణకారులు భారీగా జిఎస్‌టికి గండి కొడుతున్నారు. స్వచ్ఛ తకు మారుపేరుగా చెన్నూరు బంగారు ఆభరణాలకు అధిక డిమాండ్ ఉండగా, చుట్టు పక్కల జిల్లాల ప్రజలు సైతం చెన్నూరులోనే ఆభరణాలు కొనేందుకు మొగ్గుచూపుతుండడాన్ని కొందరు అక్రమార్కులు ఆసరాగా చేసుకొని సిండికేట్‌గా ఏర్పడి నిర్ణీత ధరలకు విరుద్ధంగా అమ్మకాలు సాగిస్తూ నేడు కోట్లకు పడగలెత్తారని స్థానికంగా గుసగుసలు వినిపిస్తున్నాయి. బంగారు ఆభరణాల దుకాణాల్లో ఏళ్ల తరబడి ఇదే తంతు సాగుతున్నా సంబంధిత అధికారులు చూసి చూడనట్లు వ్యవహరిస్తూ, చాటుగా వచ్చి మామూలుగానే తీసుకుంటున్నట్లు స్థానికులు ఆరోపిస్తున్నారు. జీరో బిల్లులతో అధిక ధరలకు బంగారు ఆభరణాల అమ్మకాలు సాగిస్తున్నప్పటికీ వ్యాపారులకు అడ్డు చెప్పేవారు లేకుండా పోగా, వారి దందా మూడు పువ్వులు ఆరు కాయలుగా కొనసాగుతుందని, గతంలో పట్టణంలోనే కల్తీ బంగారం తయారీ చేస్తున్నట్లుగా జోరుగా ప్రచారం సాగిందని, ఇప్పటికైనా సంబంధిత అధికారులు బంగారు ఆభరణాల దుకాణాల్లో సాగుతున్న జీరో అమ్మకాలపై చర్యలు తీసుకొని, అక్రమార్కుల మోసాలకు అమాయక ప్రజలు బలికాకుండా చూడాలని స్థానికులు కోరుతున్నారు.

## ప్రజా సమస్యలపై తక్షణ స్పందన

అదనపు కలెక్టర్ దీపక్ తివారి ఆదేశం



ప్రజాపక్షం/ సిర్పూర్ (టి) : రోడ్డు సౌకర్యం లేని కథనంపై జిల్లా అదనపు కలెక్టర్ దీపక్ తివారి వెంటనే స్పందించారు. ప్రజలు ఎదుర్కొంటున్న ఇబ్బందులను గుర్తించి, తక్షణమే రోడ్డు మరమ్మ తులు చేపట్టాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ప్రజా సమస్యలపై జిల్లా అదనపు కలెక్టర్ దీపక్ తివారి ప్రత్యేక దృష్టి సారించారు. ప్రజల నుంచి వచ్చే ఫిర్యాదులను వెంటనే పరిష్కరించాలని అధికారులకు సూచించారు. సిర్పూర్ (టి) మండలంలోని మేషన్ కాలనీలో త్వరలో సిసి రోడ్డు ప్రతిపాదనలు మరమ్మతులు అదనపు కలెక్టర్ ఆదేశాల మేరకు రోడ్డు మరమ్మతులుక సంబంధించిన పనులు త్వరలో దీనికి సబంధించిన ప్రణాళికను అధికారులు సిద్ధం చేస్తున్నారని ఎంపిడిఒ సత్యనారాయణ తెలిపారు. సోమవారం రోజు మేషన్ కాలనీలోని రోడ్డు పిచ్చి మొక్కలను, చెత్తను తొలగించిన గ్రామ పంచాయతీ సిబ్బంది. పంచాయతీ కార్యదర్శి తిరుపతి, తదితరులు పాల్గొన్నారు. జిల్లా అదనపు కలెక్టర్ దీపక్ తివారి రోడ్డు మరమ్మతులు త్వరలో జరగనున్నాయని తెలియడంతో కాలనీలోని ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

## మెమోరియల్ సర్వీస్ సొసైటీ సేవలు సద్వినియోగం చేసుకోవాలి



ప్రజాపక్షం/కాగజ్‌నగర్ : కీమ్ మల్టీ స్పెషాలిటి హాస్పిటల్‌లో శ్రీకొత్తపల్లి వెంకటలక్ష్మి చంద్రయ్య మెమోరియల్ సర్వీస్ సొసైటి వారి ఆధ్వర్యంలో ప్రతీ మంగళవారం నిర్వహించే ఉచిత కంటి పరీక్షల్లో ఎంపికైన కృతర్ట్ పేషంట్లను సొసైటి ఖర్చులతో రవాణా మరియు భోజనం సదుపాయం కల్పించి సోమవారం 13 మందికి ఆపరేషన్ కోసం బెల్లంపల్లి లయన్స్ కంటి ఆసుపత్రికి పంపించినట్లు డాక్టర్ కొత్తపల్లి శ్రీనివాస్, డాక్టర్ కొత్తపల్లి అనిత తెలిపారు. వారు మాట్లాడుతూ గత తొమ్మిది సంవత్సరాలలో వేల మందికి ఆపరేషన్ చేయించామని ఈ అవకాశాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఆపరేషన్ చేయించుకొని లబ్ది పొందిన వారు మరికొంతమందిని ప్రోత్సహించాలని కోరారు. గోపి, కీమ్స్ హాస్పిటల్ సిబ్బంది పాల్గొన్నారు.

## అనుమతి లేని రోడ్లపై వ్యాపార సముదాయం తొలగింపు



ప్రజాపక్షం/సిర్పూర్ (టి) : సిర్పూర్ (టి) మండల కేంద్రంలో ఎంపిడిఒ కార్యాలయం ముందు ఆర్అండ్‌బి రోడ్‌కి పక్కన గ్రామ పంచాయతీ అనుమతి కాని, ఆర్అండ్‌బి వారి అనుమతి తీసుకోకుండా ఒక టేలా ఆదివారం వెయడం జరిగింది. ఈ టేలాను సోమవారం రోజున పంచాయతీ సిబ్బంది తీసివేసి గ్రామవ ంచాయతీ కార్యాలయంకు తరలించారు. ఎవరైనా గ్రామ పంచాయతీ అనుమతి లేకుండా ఇలాంటి చర్యలు చేపట్టినట్లయితే గ్రామ పంచాయతీ ద్వారా తొలగించడం జరుగుతుందని పంచాయతీ ప్రత్యేక అధికారి, ఎంపిడిఒ సత్యనారాయణ, పంచాయతీ కార్యదర్శి తిరుపతి తెలిపారు.

## తాడిచెర్లలో క్షుద్ర పూజల కలకలం

**ప్రజాపక్షం/మల్హర్:** మండల కేంద్రమైన తాడిచెర్ల పెద్దమ్మ గుడి సమీపంలో తోళ్లపాయకు పోయే రోడ్డు నుంచి బీసీ కాలనీ పోయే మూడు దారుల వద్ద సోమవారం ఉదయం క్షుద్రపూజలు కలకలం రేపాయి. దీంతో గ్రామ ప్రజలు భయభ్రాంతులకు గురవుతున్నారు. మూడు బజార్ల వద్ద ఒక ప్లేట్లో కుంకుమ, పసుపు ముద్దలతో పాటు గొర్రె పిల్లను బలిచ్చారు. ఉదయం పనులకు అటుగా వెళ్లిన వారు చూసి ఒక్కసారిగా భయభ్రాంతులకు గురయ్యారు.

## ఏక్ జశ్వంత్ ఎంపిక

**ప్రజాపక్షం/టేకుమట్ల:**జాతీయస్థాయిలో 8వ తరగతి విద్యార్థులకు నిర్వహించిన నేషనల్ మీన్స్ మెరిట్ స్కాలర్షిప్ 2025 అర్హత పరీక్షలో మండలం జడ్పీహెచ్ఎస్ వెంకట్రావు పల్లికి గ్రామానికి చెందిన ఏక్ జశ్వంత్ మండల ఏకైక విద్యార్థిగా ఎంపిక కాబడి 9వ తరగతి నుండి 12వ తరగతి వరకు ప్రతి ఏటా 12 వేల రూపాయలు నగదు పారితోషికానికి అర్హత సాధించారు. జాతీయ స్థాయి ఎంపిక కాబడిన విద్యార్థి ఏకు జశ్వంత్ పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఈదునూరి రమేష్, ఉపాధ్యాయ బృందం,ప్రముఖులు పెరుమడ్ల మొగిలి,ఆరుట్ల రమేష్,నేరెళ్ల ఓం నారాయణ జశ్వంత్‌ను సన్మానించారు.

## గోదా భిక్షపతికి సన్మానం

**ప్రజాపక్షం/టేకుమట్ల :** దళిత కులానికి చెందిన గోదా భిక్షపతి ఇటీవల లాయర్ పట్టా తీసుకున్నందుకు అంబేద్కర్ యువజన సంఘం మండల కమిటీ ఆధ్వర్యంలో శాలువ తో ఘనంగా సన్మానించడం జరిగిందని తెలంగాణ రాష్ట్ర అంబేద్కర్ యువజన సంఘం రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రెటరీ పుల్ల మల్లయ్య అన్నారు. జయశంకర్ భూపాలపల్లి జిల్లా మండల కేంద్రంలో అంబేద్కర్ యువజన సంఘం మండల అధ్యక్షుడు అరకొండ రాజయ్య అధ్యక్షతన అంబేద్కర్ విగ్రహం వద్ద భిక్షపతి కి సన్మానం జరిగింది. ఈ సందర్భంగా మల్లయ్య మాట్లాడుతూ మండలంలోని రాఘవ రెడ్డి పేట గ్రామానికి చెందిన దళితుడు గోదా భిక్షపతి ఇటీవల లాయర్ పట్టా తీసుకున్నందుకు అతనిని శాలువ తో ఘనంగా సన్మానించి అభినందనలు తెలియజేశామని, దళితులకు అండగా నిలిచి వారి సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ టిఎస్ రాష్ట్ర కార్యదర్శి శాస్రాల తిరుపతి, జిల్లా అధ్యక్షుడు ఎలుకటి రాజయ్య, సిపిఐ ఎంఎల్ లిబరేషన్ జిల్లా కార్యదర్శి మారపెల్లి మల్లేష్ ,అంబేద్కర్ యువజన సంఘం జిల్లా సహాయ కార్యదర్శి మారపెల్లి కొంరయ్య, జిల్లా ప్రచార కార్యదర్శి గుర్రపు రాజేందర్, మండల అధ్యక్షుడు అరకొండ రాజయ్య, ఎమ్మార్పీఎస్ టిఎస్ మండల అధ్యక్షుడు రేనుకుంట్ల రాము, అంబేద్కర్ యువజన సంఘం మండల నాయకులు పర్లపెల్లి కుమార్, కోంద్ర సారయ్య తదితరులు పాల్గొన్నారు.



## మైనారిటీలపై బండి సంజయ్ వ్యాఖ్యలు వెనక్కి తీసుకోవాలి



**ప్రజాపక్షం/ఆత్మకూరు :** ముస్లింలను బీసీలలో ఎలా కలుపుతారు, వారు బీసీలు ఎలా అవుతారు అంటూ కేంద్ర సహాయ మంత్రి బండి సంజయ్ ఆదివారం మీడియా ముఖంగా చేసిన వ్యాఖ్యలను తీవ్రంగా ఖండిస్తున్నామని, వాటిని బేసరత్తుగా వెనక్కి తీసుకోవాలని ధర్మ సమాజ్ పార్టీ హనుమకొండ జిల్లా ఇన్చార్జి మైదం రవి అన్నారు. సోమవారం మండలం కేంద్రంలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ జస్టీస్ రాజేందర్ సచ్చార్ కమిటీ గతంలో తెలంగాణ రాష్ట్రంలో ముస్లింల స్థితిగతులను పరిశీలించి దళితుల కన్నా ముస్లింల స్థితిగతులు బాగు లేవని రాష్ట్ర ప్రభుత్వానికి నివేదించిన విషయం కేంద్రమంత్రికి తెలియక పోవడం బాధాకరమన్నారు. తెలంగాణ రాష్ట్రం లో నూటికి 90 శాతం ముస్లిం లు పేద వారు ఉన్నారన్నారు. వారూ సరైన కూడు, గూడు, గుడ్డ లేక పొట్ట పొట్టకూటి కోసం చేతి వృత్తులను నమ్ముకోనీ దుర్భర జీవనం సాగిస్తున్నారన్నారు. ఓసి కుల జాబితాలో లో ఎలా వస్తారో తెలపాలని ప్రశ్నించారు.భారత రాజ్యాంగం వల్లనే కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పరిపాలన జరుగుతుందని, రాష్ట్రాల ప్రభుత్వాలు ముస్లింలను బీసీ లని గుర్తించిన, కేంద్ర ప్రభుత్వం గుర్తించకపోవడం కారణం ఏమిటి మంత్రి చెప్పాలన్నారు. కేంద్ర ప్రభుత్వం రాజ్యాంగ బద్ధంగా ముస్లింలకు అన్ని రంగాలలో అవకాశాలు కల్పించాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్య క్రమంలో ధర్మ సమాజ్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు షేక్ సలీం పాషా, సయ్యద్ సలీం, షేక్ తాజ్ తదితరులు పాల్గొన్నారు.

## వంగర గురుకులం తనిఖీ

**ప్రజాపక్షం/భీమదేవరపల్లి:** హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలం వంగరలోని డా. పివి రంగారావు బాలికల గురుకులం హస్టల్‌ను అదనపు జిల్లా కలెక్టర్ వెంకట్ రెడ్డి సోమవారం సందర్శించారు. గురుకులంలో అందుతున్న చదువు, డైట్ మెనూ విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. ఇంటర్ మొదటి సంవత్సరం పరీక్షల్లో ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులను అభినందించారు. బాగా చదివి రానున్న పదవ తరగతి, ఇంటర్మీడియట్ పరీక్షల్లో ఉత్తమ ఫలితాలు సాధించి గురుకులానికి మంచి గుర్తింపు తీసుకురావాలని సూచించారు.



కార్యక్రమంలో తహసీల్దార్ ప్రవీణ్ కుమార్, ప్రిన్సిపాల్ ఆఫ్రీన్ సుల్తానా, ఉపాధ్యాయులు, విద్యార్థులు ఉన్నారు.

# కులగణన సర్వే దేశానికే రోల్‌మోడల్



**ప్రజాపక్షం/జయశంకర్ భూపాలపల్లి ప్రతినిధి:** రాష్ట్రంలో కులగణన సర్వే అత్యంత పారదర్శకంగా జరిగిందని,కులగణన సర్వే దేశానికే రోల్ మోడల్ గా నిలిచిందని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు అన్నారు. సోమవారం భూపాలపల్లి నియోజకవర్గం మొగుళ్లపల్లి మండల కేంద్రంలో కాంగ్రెస్ మండల కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించిన బీసీ కులగణన, ఎస్సీ వర్గీకరణ అవగాహన సభకు ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు హాజరయ్యారు. అనంతరం సభలో ఎమ్మెల్యే మాట్లాడుతూ, తెలంగాణ రాష్ట్రంలో కులగణన సర్వే పారదర్శకంగా జరిగిందని అన్నారు. కులగణన సర్వేను మళ్లీ చేయాలన్న కేటీఆర్ వ్యాఖ్యలను బీసీ సమాజం క్షమించదని ఎమ్మెల్యే అన్నారు. 2014లో భారాసా సమగ్ర కుటుంబ సర్వే చేసి కనీసం ఆ లెక్కలను కూడా బయటకు చెప్పలేని, ఇప్పుడు మాట్లాడటం సిగ్గుచేటని ఎమ్మెల్యే అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వానికి మంచి పేరు వస్తుంటే భరించలేక కేటీఆర్ ఇలాంటి వ్యాఖ్యలు చేశారని ఎమ్మెల్యే అన్నారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీ లకు 42 శాతం రిజర్వేషన్లను ప్రజా ప్రభుత్వం అమలు చేస్తున్నట్లు ఎమ్మెల్యే తెలిపారు. టిపిసిసి అధికార ప్రతినిధి గాజర్ల అశోక్, స్థానిక నాయకులు, పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## స్థానిక ఎన్నికల్లో బిఆర్ఎస్ సత్తా చాటాలి

**ప్రజాపక్షం/జయశంకర్‌భూపాలపల్లిప్రతినిధి:** రానున్న స్థానిక సంస్థల ఎన్నికలలో బిఆర్ఎస్ సత్తా మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకట రమణారెడ్డి తెలిపారు. సోమవారం జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో బిఆర్ఎస్ భూపాలపల్లి మండల అధ్యక్షుడు పిన్రెడ్డి రాజిరెడ్డి అధ్యక్షతన బిఆర్ఎస్ మండల ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మాజీ ఎమ్మెల్యే పాల్గొని మాట్లాడుతూ, రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో 24 గ్రామ పంచాయతీలలో బిఆర్ఎస్ జండా ఎగరవేసి అత్యధిక సర్పంచి స్థానాలు గెలిచి మన సత్తా చాటాలని, స్థానిక సంస్థల ఎన్నికల్లో కార్యకర్తలు సమిష్టిగా కృషి చేయాలని సూచించారు.గత పది సంవత్సరాల బిఆర్ఎస్ పాలనలో మారుమూల కుగ్రామంగా ఉన్న భూపాలపల్లిని అభివృద్ధిలో రాష్ట్రంలోనే మొదటి స్థానంలో ఉండే విధంగా అభివృద్ధి చేశామని అన్నారు. ముఖ్యంగా గోదావరి నది జలాలను ఇంటింటికి సరఫరా చేసి ఆడబిడ్డల కళ్ళల్లో ఆనందాలు నింపామని, కరెంటు సమస్యను పూర్తిగా పరిష్కరించామన్నారు. జడ్పీ మాజీ వైస్ చైర్ పర్సన్ కల్లపు శోభ రఘుపతి రావు, పిఎసిఎస్ చైర్మన్ మేకల సంపత్‌కుమార్ యాదవ్, మాజీ ఎంపీపీ మండల లావణ్య విద్యాసాగర్‌రెడ్డి ఉన్నారు.

## 13 సెల్‌ఫోన్లు రికవరీ

**ప్రజాపక్షం/జయశంకర్ భూపాలపల్లి ప్రతినిధి :** ప్రజలు తమ సెల్‌ఫోన్లు పోగొట్టుకున్నట్లయితే పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయాలని భూపాలపల్లి డి.ఎస్.పి సంపత్ రావు, సిఐ నరేష్ కుమార్ లు సూచించారు. సోమవారం సిఈ ఐ ఆర్ పోర్టల్ ద్వారా మొబైల్ సెంట్రల్ ఎక్విప్మెంట్ ఐడెంటిటీ రిజిస్టర్ పోర్టల్ సహాయంతో భూపాలపల్లి పోలీసులు పోగొట్టుకున్న 13 సెల్‌ఫోనులను తక్కువ సమయంలో బాధితులకు అప్పగించారు. డిఎస్పీ మాట్లాడుతూ, వివిధ సమయాల్లో బాధితుల సెల్ ఫోన్ లు మిస్సవ్వగా, అట్టి వివరాలు సిఈఐఆర్ పోర్టల్ ద్వారా సెల్ ఫోన్ నెంబర్ను వెబ్సైటులో వెళ్లి అందులో పూర్తి వివరాలు పొందుపరిచి 13 మంది ఫోన్లు రికవరీ చేసి వారికి అందించడం జరిగిందని అన్నారు. ఈ సందర్భంగా సిఐ నరేష్ కుమార్ మాట్లాడుతూ, ప్రజలు తమ సెల్ఫోన్లు పోగొట్టుకున్నట్లయితే పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేసిన వెంటనే సిఈఐఆర్ పోర్టల్ ద్వారా మొబైల్‌కు సంబధిత వివరాలు వెబ్సైటులో వెళ్లి అందులో పూర్తిగా వివరాలు నమోదు చేసిన తరువాత వారి సెల్ఫోన్ ను పట్టుకోవడం జరుగుతుందని, ఈ సాంకేతికతను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

## పండ్ల తోటలకు బోరు బావులు

**ప్రజాపక్షం/జయశంకర్ భూపాలపల్లి ప్రతినిధి :** పండ్లతోటలు సాగు చేస్తున్న రైతులకు బోర్ బావులు మంజూరు చేయాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ ఆదేశించారు. సోమవారం ఐడిఓసి కార్యాలయపు కాన్ఫరెన్స్ హాలులో రెవిన్యూ, అటవీ, మా తోట రైతులతో జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ మహా ముత్తారం మండలంలోని పలు గ్రామాల్లో నాబార్డు ఆధ్వర్యంలో మా తోట కార్యక్రమాన్ని చేపట్టి గిరిజన రైతులు పండ్లతోటలు సాగుచేస్తున్నారని తెలిపారు. రాబోయే వేసవిని దృష్టిలో పెట్టుకుని మొక్కలు సంరక్షణకు నీటి సౌకర్యం కల్పించాల్సి ఉన్నందు ఆర్ఓఎఫ్ఆర్ పట్టాలు పొందిన రైతులకు బోరు బావులు మంజూరు చేయాలని తెలిపారు. మండలంలో సుమారు 10 బోరుబావులు మంజూరు చేయడం జరిగిందని వాటిని వెంటనే వేయించాలని తెలిపారు. కాటారం సబ్ కలెక్టర్ మయాంక్ సింగ్, అదనపు కలెక్టర్ అశోక్ కుమార్, అటవీ శాఖ అధికారి నవీన్ రెడ్డి, తహసీల్దార్ తదితరులు పాల్గొన్నారు.

## రైతన్నలకు లక్ష్మి కళ పట్టాలి

**ప్రజాపక్షం/టేకుమట్ల:** టేకుమట్ల మండలంలోని పంగిడిపల్లి గ్రామంలో జిల్లా పశుగనశాఖ అభివృద్ధి సంస్థ, పశుసంవర్ధక శాఖ వారి ఆధ్వర్యంలో దూడల ప్రదర్శన ఉచిత గర్భకోశ వ్యాధుల చికిత్స శిబిరం నిర్వహించారు. ఈ శిబిరానికి ముఖ్యఅతిథిగా పశుసంవర్ధక శాఖ అడిషనల్ డైరెక్టర్, తెలంగాణ రాష్ట్ర పశు గణాభివృద్ధి సంస్థ ముఖ్య కార్యనిర్వహణాధికారి డాక్టర్ మల్లేశ్వరి హాజరై శిబిరాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, లింగ నిర్ధారణ వీర్యమును రైతులందరూ వినియోగించుకోవాలని పాడి పశువులకు ఆడదూడలు మాత్రమే పుట్టుతాయని కృతిమ గర్భధారణను పాడి పశువులకు రైతులందరూ వినియోగించుకోవాలని అన్నారు. గోపాలమిత్ర సేవలను వినియోగించుకొని మీ ఇంటి వద్దనే ఎదుగు వచ్చిన పాడి పశువులకు కృత్రిమ గర్భాదారణ చేయించుకోవాలని కోరారు. అనంతరం జిల్లా పశుసంవర్ధక శాఖ అధికారి డాక్టర్ కుమారస్వామి మాట్లాడుతూ, పశుసంవర్ధక శాఖ కేంద్రాలు వెంకట్రావుపల్లి గ్రామాలలో ఉన్న పశు వైద్యశాలలో ఉన్న సిబ్బంది సేవలను వినియోగించుకోవాలని గడ్డి విత్తనాలు సబ్సిడీలో ఉన్నాయని దీనిని రైతు సోదరులు వినియోగించుకోవాలని వారు తెలిపారు. మేలు జాతి దూడలను పెంపొందించుకుంటే అవి పాడి పశువులు అవుతాయని దీని ద్వారా రైతు సోదరులు లబ్ధి పొందవచ్చునని తెలిపారు. ఈ శిబిరానికి 68 దూడలు రాగా వీటికి లవణ మిశ్రమము , కాలుష్యం టానిక్ గర్భకోశ వ్యాధులకు ఎదకు రాని 28, గర్భకోశ వ్యాధులు 12, కృతిమ గర్భధారణ 4 గేదెలకు చేయడం జరిగిందన్నారు. ఉమ్మడి వరంగల్ జిల్లా కార్యనిర్వహణఅధికారివి.రఘుబాబు,డాక్టర్‌గోపాలకృష్ణమూర్తి, జి. వెంకన్న, పశు వైద్యాధికారులు డాక్టర్ వివేక్, రాజబాబు, రాకేష్ శర్మ, పశు వైద్య సిబ్బంది డాక్టర్ శంకర్, శారద ఉన్నారు.

# నేతకాని కులానికి ప్రత్యేక కోటా కేటాయించాలి

**ప్రజాపక్షం/మంగపేట :** ములుగు జిల్లా ఏటూరు నాగారంలో తెలంగాణ నేతకాని మహర్ కుల హక్కుల పరిరక్షణ సంఘం రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు నేతకాని కుల సంఘం ములుగు జిల్లా అధ్యక్షులు జాడి రాంబాబు అధ్యక్షతన అత్యవసర సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. ముఖ్య నాయకులు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో ఎస్సీ కుల వర్గీకరణ చేయడం జరిగింది. ఈ కుల వర్గీకరణ మా నేతకానిలకు తీవ్ర అన్యాయం జరిగింది. తెలంగాణ రాష్ట్రంలో ప్రభుత్వం ఇటీవల ప్రకటించిన ఎస్సీ నేతకాని సామాజిక వర్గం 1,33,000 జనాభా ఉందని కానీ ఇది వాస్తవం కాదు. మా నేతకాని జనాభా ములుగు జిల్లాని ఉదాహరణగా తీసుకున్నట్లయితే మంగపేట ఏటూరునాగారం వాజేడు వెంకటాపురం కన్నాయిగూడెం తాడ్వాయి గోవిందరావుపేట ములుగు సుమారుగా 40,000 జనాభా ఉంది అంటే ప్రభుత్వం ఒక్కసారి ఆలోచన చేయాలి. రాష్ట్రవ్యాప్తంగా మెజారిటీగా బెల్లంపల్లి నియోజకవర్గం చెన్నూరు మందమర్రి గోదావరిఖని, మంచిర్యాల జగిత్యాల భద్రాచలం భద్రాద్రి కొత్తగూడెం కాగజ్ నగర్ వివిధ ప్రాంతాలలో మొత్తం జనాభా 18 లక్షలు పైచిలుకే దరిదాపు ఈ నేతకాని ప్రజలు గోదావరి పరివాహక ప్రాంతంలో నివసిస్తున్నారు. దీని పై ప్రభుత్వం మరొక సారి ఆలోచన చేసి మా నేతకాని ప్రజానీకాన్ని రిసర్వే చేసి మా నేతకాని సమాజానికి న్యాయం చేయగలరు. ఈ ఎస్సీ వర్గీకరణ మూడు విభాగాలు చేశారు. దానిలో మా నేతకాని సామాజిక వర్గాన్ని మూడవ కేటగిరీలో చేర్చడం వలన పూర్తి స్థాయిలో మా నేతకాన్ని ప్రజలు అన్యాయాన్ని ఎదుర్కోవాల్సిన పరిస్థితి వస్తుంది. మూడో కేటగిరీలోకి చేర్చడం వలన మా నేతకాని సమాజానికి అభివృద్ధి గాని, సంక్షేమ ఫలాలు కానీ అందే అవకాశం లేదు. కావున నేతకాని కులానికి ప్రత్యేకమైనటువంటి ఒక కేటగిరీని కల్పించండి. అప్పుడు నేతకాని కులం వారికీ న్యాయం జరుగుతుంది. తప్ప ఇప్పుడు చేసినటువంటి వర్గీకరణను అలానే ఉంచినట్లయితే తీవ్ర నష్టానికి గురి కావడం జరుగుతుంది. నాయకులు బక్కయ్య, రాష్ట్ర ఉపాధ్యక్షులు డిగొండ కాంతారావు, రాష్ట్ర యూత్ ఉపాధ్యక్షులు కుమ్మరి చంద్రబాబు, రాష్ట్ర నాయకులు కొండగొర్ల పోచయ్య, ములుగు జిల్లా ప్రధాన కార్యదర్శి జాడి రాంబాబు, జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ లక్ష్మీకాంత్, జిల్లా సోషల్ మీడియా ఇంచార్జ్ జాడి బోజరావు, బసారికరి నాగార్జున, జిల్లా నాయకులు సునరికని శ్రీరాములు పాల్గొన్నారు.